స్థాపితము 1926 రిజిస్టర్ నం ఏ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి

సంపుటి 15 సంచిక: 2 :: హైదరాబాద్ మంగళవారం 2 - 1 - 1962 :: 4 పేజీలు 7 నయాపైసలు

పాక్ సైనిక అధికారి పట్టుబడి

జమ్మూ, జనవరి 1: కాశ్మీర్ కుట్ర కేసుతో సంబంధంకల పాక్ రక్షణ అధికారి జహాంగీర్ ఖాన్‌ను భారత సరిహద్దుపోలీసు గత వారాంతంలో పూంచ్ ప్రాంతమందు అరెస్టు చేసింది. యుద్ధవిరమణ రేఖ ప్రాంతంలో తన అనుచరుల వెంట జహాంగీర్ ఖాన్ ఒక గొల్లవాని ఇంటఉండగా ఈతడు తన అనుచరులతో పాటు భారత సరిహద్దు పోలీసులచే పట్టుకొనబడినాడు. ఈతను భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా చాలా కాలముగా గూఢచారి చర్యల జరుపుతున్నాడని తెలుస్తున్నది.

పశ్చిమ సామోవాకు స్వాతంత్ర్యం

ఆసియా (పశ్చిమ సామోవా), జనవరి 1: పశ్చిమ సామోవాకు 1962 జనవరి 1వ తేదీ నూతనఅధ్యాయాన్ని ప్రారంభించి న్నది. ఈదేశం నేడు స్వతంత్రమై నలుబదిసంవత్సరాలుగా ఇక్కడ సాగుచున్న న్యూజీలాండ్ పరిపాలన అంతమైంది.

పశ్చిమ సామోవాలో నాలుగు దీవులున్నాయి. దీని జనాభా 115000. 1939లో స్వపరిపాలన లభించి గత సంవత్సరము సంపూర్ణ స్వాతంత్ర్యానికి సోమెవన్‌లు నిర్ణయము తీసుకున్నారు. ఇది కామన్‌వెల్త్ దేశముగా సభ్యత్వాన్ని స్వీకరించే అవకాశము కలదు.

కాంగ్రెస్ దేశాన్ని ఏమాత్రం అప్పులపాలు చేయడంలేదు

జాతికి నూతనసంవత్సర కానుక

నూన్‌మతినూనె శుద్ధి కర్మాగారానికి ప్రధాని ప్రారంభోత్సవం

గౌహతి, జనవరి 1

నూన్‌మతిలో నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రభుత్వ చమురు శుద్ధి కర్మాగారానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ కర్మాగారాన్ని నూతన సంవత్సర బహుమానముగా శ్రీ నెహ్రూ జాతికి బహూకరించారు.

రుమేనియాసహాయంతో 18కోట్లు వెచ్చించి నిర్మించిన యీ నూనె శుద్ధి కర్మాగారం అనుకున్న వ్యవధికన్నా రెండు మాసాలుముందే పనివారంభించింది. నూన్‌మతి నూనెశుద్ధి కర్మాగారం భారత ఆర్థికరంగంలో నూతన యుగాన్ని, నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు యీ కర్మాగారం ఒక అస్సాంరాష్ట్రానికే గాక యావద్భారతానికి లాభదాయకమని ఆయన తెలిపారు.

నూన్‌మతి నూనెశుద్ధి కర్మాగార ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని తంతి, తపాలాశాఖ ప్రత్యేక స్టాంపును కూడ జారీచేసింది.

కర్మాగారమును ప్రారంభించుటకు ముందు ప్రధాని జాతికి నూతనవత్సరాభినందలు తెలిపారు.

గనులు, చమురుమంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఈ రోజు మరవరానిదని అంటూచమురుపరిశ్రమను ప్రభుత్వం జాతీయం చేయనంతవరకు దేశఆర్థిక, సైనికస్వాతంత్ర్యముండదనిఅన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొనుటకు ప్రత్యేకంగా యిచటికి వచ్చిన రుమేనియా మంత్రి కర్మాగార ప్రారంభం దేశార్థికరంగాభివృద్ధిలో ముఖ్యమైనదని అన్నారు.

దేశాన్ని తీర్చిదిద్దుటకు సమీకృత కృషి, సాంకేతిక శిక్షణ ముఖ్యమని శ్రీ నెహ్రూ చెప్పారు. దేశ ప్రజలు శ్రమించకున్నా సోషలిజం, కమ్యూనిజం మరేయిజమూ జయంపొందదు. భారతీయులు శాస్త్రీయంగా, సాంకేతికంగా శిక్షణ పొందనంతవరకు దేశం పురోగమించలేదని ఆయన అన్నారు. భారతదేశం పారిశ్రామికయుగంలోకి ప్రవేశించింది. అందువల్ల క్రమబద్ధీకరణ మము కలుగుచున్నది అన్నారు శ్రీ నెహ్రూ.

"నేటిప్రపంచశాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులది. మంత్రులు, పరిపాలకులు దేశాన్ని మార్చలేరు నూన్‌మతి శిక్షణపొందిన వారి కృషికి ఒక చిహ్నం" అని ప్రధాని చెప్పారు.

ఎన్నో యిబ్బందులున్నా నూన్‌మతి కర్మాగారాన్ని 22మాసాల్లోనే పూర్తి చేయగలిగిన రుమేనియా, భారతీయ సాంకేతిక నిపుణులను ప్రధాని అభినందించారు. సహకారాన్ని అందజేసినందుకు రుమేనియా మంత్రికి ప్రత్యేకముగా కృతజ్ఞత తెలుపబడింది.

నిజామాబాదులో వర్తక సంఘాల సమ్మె

జనవరి 3న జరుపు నిర్ణయం

నిజామాబాద్, జన 1

నిజామాబాదులోని వర్తక సంఘాలు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఈ నెల 3న లాంఛనప్రాయంగా ఒకరోజు హర్తాల్ (సమ్మె) చేయ నిర్ణయించాయని ఉభయ సంస్థల కార్యదర్శులు శ్రీ విడి పాండు యిక్కడ విలేకరులకు ప్రతినిధులకు వెల్లడించారు.

దాన్యం సరుకుల ఎగుమతి నిషేధం కొనుటకు ఆంక్షల సరఫరా కొనుటకు వర్తక సంఘాలు తెక్కలేనన్ని విజ్ఞప్తులను, మహాజర్లను రైతులు అధికారులకు పెట్టుకొన్నప్పటికి వాటివల్ల ప్రయోజనమేమీ కనపడనందున నిరసనసూచకంగా ఈ నిర్ణయం తీసుకోవలసివచ్చిందని ఆయన వివరిస్తూ హర్తాల్ జరిగే రోజు ఉదయం 9గంటలకు గోదాంలలో వర్తక సంఘఅధ్యక్షులు అధ్యక్షతనసభకూడా జరుగుతుందనిచెప్పారు. (స్వ-వి)

నెహ్రూ నియోజక వర్గంలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రచారం

అలహాబాద్, జనవరి 1

శ్రీమతి ఇందిరాగాంధి, ప్రధాని శ్రీ నెహ్రూ పోటీ చేస్తున్న ఫూల్‌పూర్ పార్లమెంటరీ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారాన్ని నిన్న ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మూడు సభలలో ఉపన్యసించినది.

అలహాబాదు నుండి 16మైళ్ళ దూరములోనున్న సాహసన్‌లో జరిగిన సభలో గత 14 సంవత్సరములలో కాంగ్రెసు చేసిన సేవను వివరిస్తూ, దేశప్రగతి లక్ష్యములను సాధించుటకు దేశములో కాంగ్రెసు ఏకైక పార్టీ అని పేర్కొనినది. కిసానులను ద్దేశించి మాట్లాడుతూ కుల, మత, వర్గ తత్వములను విడవాలి, రాబోయే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించి, కాంగ్రెసును పటిష్ఠము చేయడం ద్వారా దేశాభివృద్ధి చేయూతనియాలని అభ్యర్థించినది.

ప్రజల జీవనపరిస్థితుల అభివృద్ధికి ఉద్దేశిస్తూ ఏర్పాటుచేయబడిన ప్రణాళికలు, ప్రాజెక్టుల విజయానికై ప్రజలందరూ ఐకమత్యముతో పనిచేయాలని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధించినది.

ఇతరభాషలవారిపై హిందీవాదుల విశ్వాసం

రాష్ట్రభాషోద్యమానికి అవసరమని రాష్ట్రపతిసూచన

న్యూఢిల్లీ, జనవరి 1

ప్రజలలోవిదేశీభావదాస్యం తొలగనంతవరకు వారు వాస్తవ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నట్లు కాదన్న అభిప్రాయాన్ని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న యిక్కడ వెల్లడిస్తూ తమ సందేశాన్ని వ్యక్తము చేశారు.

భారత దేశానికి వాస్తవిక మేధా సంపత్తి అభివృద్ధికి దేశ ప్రజల వాడుక భాషలలో యేదైనా ఒకటి తోడ్పడవలసిన అవసరమున్నదని ఆయన అన్నారు.

అలహాబాదునుంచి ప్రచురించబడే హిందీ సాహిత్య మాస పత్రిక వజ్రోత్సవం రాష్ట్రపతి భవనంలో నిన్న జరిగింది. ఈ సభలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేశములో జాతీయ చైతన్యం పెంపొందింపచేయుటకై యీ పత్రిక అపారమైన కృషి చేసిందని పేర్కొంటూ బెంగాలీ భాష ప్రాంతానికి చెందిన శ్రీ చింతామణి ఘోష్ 61 సంవత్సరాల క్రితం దీనిని ప్రారంభించి దీని ద్వారా కృషి చేశారన్నారు. హిందీ మాట్లాడని ప్రాంతాలకు చెందినవారు యీ భాషపై యిదే మాదిరి అభిమానంతో ప్రోత్సహించడానికి పూనుకొంటారన్న ఆశాభావాన్ని వ్యక్తంచేస్తూ వ్యక్తిగత రాజకీయస్పర్ధలను విస్మరించి రాష్ట్రభాషగా హిందీవ్యాప్తికై కృషి చేయవలసిందని విజ్ఞప్తి చేశారు. హిందీ మాట్లాడే వారు దేశంలో యితర భాషలు మాట్లాడేవారిని విశ్వసించి దీనిని ప్రచారంచేసే బాధ్యతనువారికి అప్పగించాలని రాష్ట్రపతి సలహా యిచ్చారు.

అమరజీవి స్మారకనిధికి లక్ష రూపాయల విరాళం

నాట్యాచార్య కోరాడ సన్యాససభలో ముఖ్యమంత్రి వాగ్దానం

హైదరాబాద్, జనవరి 1

అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక సంఘానికి ఉదారంగా విరాళమిచ్చి తోడ్పడవలసిందనిరాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రరాష్ట్రంకొరకుఆత్మబలిదానం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘనమైన స్మారకచిహ్నం నెలకొల్పుటకై జరుగుతున్న కృషికి రాష్ట్ర ప్రజలు యథాశక్తి విరాళాలిచ్చి తోడ్పడవలసిందని ముఖ్యమంత్రి తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఈసందర్భములో పొట్టిశ్రీరాములు స్మారక సంఘానికి రాష్ట్రప్రభుత్వం ఒక లక్ష రూపాయలు విరాళమిచ్చేటట్లు చూడగలమని ఆయన హామీ యిచ్చారు.

అంతర్జాతీయ యశస్సు నార్జించిన నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు గౌరవార్థం గిన్నీస్‌బుక్‌లో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న సన్మానించారు ఈ సందర్భంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి తమ ఉపన్యాసములో పై విజ్ఞప్తిచేశారు. నాట్యాచార్య శ్రీ నరసింహారావు తమకు జరిపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ నాట్యప్రదర్శనాలు యిచ్చి తద్వారా పొట్టి శ్రీరాములు స్మారక సంఘము నిధికి విరాళాలు సేకరించు టకయి ఒక ప్రదర్శనకు దోహదము చేయగలమన్నారు.

అమరజీవి స్మారకనిధికయి ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని సభలో శ్రీయుతులు బెల్లె జగదీశ్వరయ్య, బూర్గు జగదీశ్వరయ్య, జూలూరి వీరేశలింగం, సి. కె. దుర్వాసులు, కొత్తకొండ పరమయ్య, దండు బాలనరసయ్య, దాచేపల్లి నారయ్య, తన్నం రామలింగం, కల్లబొర్యా నారాయణ, తోకర్సిలాల్జీ ప్రభృతులు విడివిడిగా 251 రూపాయలు శ్రీ బచ్చు లింగయ్య రు. 125లు, కణతాయి సత్యనారాయణ రు. 51 లు విరాళమిస్తామని వాగ్దానాలు చేశారు. ఈ ప్రముఖులు చేసిన వాగ్దానాల దృష్ట్యా మొత్తము రు.2886 లు వచ్చినట్లు తెలుస్తున్నది.

గోవాకు స్వాతంత్ర్యము లభింపచేయుటకయి సైనిక చర్యలు తీసుకొనే సమయములో అసువులుబాసిన మోహనదాస్ మృతికి సంతాపము తెలుపుటకయి సభలో 2 నిమిషాలు మౌనము పాటించబడినది. శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక సంఘ కార్యదర్శి మోటూరి సత్యనారాయణ సభలో ఉపన్యసించారు

పోర్చుగల్‌లో తిరుగుబాటు

ప్రభుత్వంచే త్వరలోనే తిరుగుబాటుదారుల అణచివేత

లిస్బన్, జన 1

లిస్బన్‌కు ఆగ్నేయంగా 105 మైళ్ళ దూరంలోగల బెజాలో సైనిక బ్యారక్‌లను తిరుగుదాటు దారులముఠా స్వల్ప కాలం పాటు వశపరచుకున్నది, ఈ తిరుగుబాటు త్వరలోనే అణచబడింది.

బెజాలో తిరుగుబాటు జరిగిన దరిమిలా పోర్చుగల్ సైన్యం జాతీయ గార్డు మరియు రక్షణపోలీసు సన్నద్ధముగా ఉంచబడినవి.

పోర్చుగల్ సైనిక అండర్ సెక్రెటరీ తిరుగుబాటుదారుల అణచివేతను పర్యవేక్షిస్తుండగా కాల్పులకు గురి అయి తీవ్రంగాగాయపడినాడు. తిరుగుబాటుదార్లకు తీవ్రంగా నష్టాలు సంభవించాయి. ఈ తిరుగుబాటుదారులలో నాయకులలో ఒకరు గడచిన పోర్చుగల్ జనరల్ ఎన్నికలలో పోటీచేసిన క్యాప్టెనువారెలా గోమెస్ - ఈతమ గాయపడి ప్రస్తుతం నిర్బంధములో ఉన్నాడని ప్రభుత్వవర్గాలు తెలుపుతున్నాయి.

నిజామాబాదు జిల్లా ఇంటర్ స్కూలు టోర్నమెంటు

కామారెడ్డిలో ప్రారంభం

కామారెడ్డి, జనవరి 1

కామారెడ్డిజిల్లా ఇంటర్ స్కూల్స్ టోర్నమెంటుకు నిజామాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు చౌటుపల్లి హన్మంతరెడ్డి ఈరోజు ఉదయం 8న్నర గంటలకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లావిద్యా శాఖాధికారి శ్రీ దయానంద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీ హన్మంతరెడ్డి క్రీడాజ్యోతి జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా శ్రీ దయానంద్ ఒలింపిక్ పతాకాన్ని ఎగురవేశారు.

ఐదురోజులు జరిగే ఈ టోర్నమెంటులో ఈ జిల్లాలోని వివిధ పాఠశాలల యొక్క 15 వందల మంది విద్యార్థులు నూర్గురు విద్యార్థినులు పాల్గొంటున్నారు. ఈ ఆటలపోటీలకయి స్థానికసమముఖులు వెయ్యిరూపాయల విరాళాన్ని ప్రభుత్వం రు. 500 విరాళాన్ని ఇచ్చింది.

(మా.వి.)

డచ్ న్యూగినీ అంతర్భాగంగా కొత్తరాష్ట్రం

ఇండోనీషియా ప్రభుత్వంతీసుకున్న కొత్తనిర్ణయం

జకార్తా, జనవరి 1

ఇండోనీషియా ప్రభుత్వము తమ దేశములో ఒక రాష్ట్రంగా "పశ్చిమ ఇరియన్" ప్రాంతాన్ని పరిగణిస్తున్నట్టుల ప్రకటించింది. దానిలో డచ్ ఆక్రమణలోనిదగలవళ్ళిమన్యూగినియా కూడా కలదు ఈ క్రొత్త పాలితాంశానికి న్యూగినియా అతనే గవర్నరుగా ఉంటాడు.

ఈ నిర్ణయం, జాతీయ రక్షణరహస్య మీటింగులో తీసుకొనబడినది. బోగోర్‌లోని ప్రెసిడెంటు సూకర్నో భవనంలో ఈ సమావేశము జరిగినది.

డచ్చివారిపాదనలను చేబ్రిసికూడా చర్చించలేదని ఇండోనీషియా ప్రభుత్వము ప్రకటించింది

విదేశాంగ శాఖా మంత్రి డా॥ సుబాంద్రియో తమ ప్రభుత్వము యునైటెడ్ స్టేట్సుద్వారా హాలండుతో పశ్చిమ న్యూగినియా విచారంపై సంబంధాన్ని కల్గిఉన్నదని తెలిపారు.

బొంబాయి రేవులో లాంచి ప్రమాదం

బొంబాయి, జనవరి 1

బొంబాయిరేవులో ఉత్తరభాగమందు లింకాట్ మలుపువద్ద హైదర్ అను లాంచిమునిగిపోయి దానిలోగల 58 మంది ప్రయాణికులు చనిపోయి ఉంటారనిభావించబడుతున్నది.

ఆర్మూరులో హత్య

ఆర్మూర్, జనవరి 1

ఆర్మూర్‌లో గతనెల 28వ తేదీన రట్లురుకాణంలో కొట్లాట జరిగి కత్రి నారాయణ అనువ్యక్తి హత్యచేయబడినాడు.

ఈతనిహత్యకు కారకులయిన కత్రి రాజేశ్వర్‌ను అతని ఇద్దరు తమ్ములను పోలీసులుఅరెస్టుచేశారు. తేసుదర్యాప్తు చేయబడుతున్నది. (మా.వి.

విదేశాలనుండితెచ్చే ప్రతిపైసా సద్వినియోగపర్చబడుతున్నది

22వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ కేంద్ర ఆర్థికమంత్రి ఉద్ఘాటన

(స్వ. వి) హైదరాబాద్, జనవరి 1

ప్రభుత్వము విదేశాలనుండి అతిగా ఋణాల తేవడమువల్ల మున్ముందు ఋణభారం పెరిగి మనము తీర్చలేని స్థితికి దిగజారగలనుని దేశములో కొన్నివర్గాలవారు చేసేవిమర్శ కాంగ్రెసును అపఖ్యాతిపాలు చేయాలనే ఉద్దేశంతో చేయబడేదేకాని అందులో సత్యములేదని ఇప్పుడు అభివృద్ధి శిఖరంపై ఉన్న యునైటెడ్ స్టేట్సు, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి అన్నిదేశాలు తమ పారిశ్రామిక ఆర్థికాభివృద్ధి సాధనలో ఇతర దేశాల సహాయాన్ని పొందినవేనని ఇక్కడ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ తెలిపారు.

ప్రతిఏటా జరిగే అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవము చేస్తూ ఇట్టి ప్రదర్శనలు దేశము సాధిస్తున్న ప్రగతికి దర్పణాలని మనదేశము వివిధ రంగాలలో సాధిస్తున్న అభివృద్ధిని ఇవి ప్రతిబింబిస్తాయని అన్ని ప్రాంతాలలో ఈ లాంటి ప్రదర్శనలు జరుగాలనికోరారు.

జాతీయ అభివృద్ధి అన్ని రంగాలలో ప్రగతిని సాధించేందుకు మనం విదేశాల నుండి తీసుకొని వచ్చే ప్రతిపైసాను సక్రమముగా వ్యయపరుస్తున్నామన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. భారత దేశానికి ఇతర దేశాలు నమ్మి అప్పుఇస్తున్నాయంటే మన ఆర్థిక స్థోమతను, తీసుకున్నఋణాల చెల్లించగలిగే స్థితిని చూచిగాని అన్యథా కాదు. అప్పు ఇచ్చేవాడు తనకు తగినంత సంతృప్తి లభిస్తేనేకాని ఇవ్వడు. భారతదేశం స్థితి ప్రపంచ రాజ్యాల ముందు గౌరవ ప్రదముగా ఉన్నది. ప్రణాళికా బద్ధంగా మనం సాధిస్తున్న అభివృద్ధికి అంతా సంతృప్తిని వ్యక్తపరిస్తున్నాయి అని తెలిపారు శ్రీ దేశాయి. వీరు తమ ప్రసంగంలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

1958 లో ఢిల్లీలో పారిశ్రామిక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశాం. దాన్ని ప్రపంచజ్ఞానికు ప్రతినిధివర్గం దర్శించి సంతృప్తిని వ్యక్తపరిచింది. స్వాతంత్ర్యం పొందిన పదేళ్ళలో మనం సాధించిన అభివృద్ధిని వారు ప్రశంసించారు. ఇట్టి ప్రదర్శనలు మనం దేశంలోని వారికేకాక బయటి వారికి గూడా మనం సాధించే అభివృద్ధిని చాటుతవి.

కొన్ని సంవత్సరాల క్రితం వరకు మనదేశంలో గుండుసూది గూడా తయారయ్యేదికాదు. ఇప్పుడు అన్ని రకాల యంత్రాలను తయారుచేస్తున్నాం. సైకిళ్లను కుట్టుమిషన్‌లను ఇతరదేశాలకు ఎగుమతి చేస్తున్నాం. వివిధ కర్మాగారాల స్థాపించుకున్నాం. మూడవ ప్రణాళికలో మూడు భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమల స్థాపిస్తున్నాం. ఇందులోఒకటిఆంధ్రప్రదేశ్‌లో ఏర్పరచబడగలదు సిమెంటును; ఉక్కును కావలసినంతగా ఉత్పత్తి చేసుకుంటున్నాం. ఇక విద్యుచ్ఛక్తి ఉత్పాదన గూడా పెంచబడి క్రమంగా దేశంలోని అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడగలదు. ఈవిధంగా దేశం పారిశ్రామిక ఆర్థిక సాంఘిక రంగాలలో సాధించే ప్రగతిఫలితాలు క్రమంగా లభ్యంకాగలవు. రానున్న పది పదిహేను సంవత్సరాలలో దేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదనడం నిస్సందేహం. ఇంజనీరింగ్ కళాశాలలు పాలిటెక్నిక్‌లను పెంచి సాంకేతిక నిపుణులను ఇంజనీర్లను మనదేశ అవసరాలకు సరిపోయేతగ సిద్ధం చేసుకోగల్గుతున్నాం. అందరికీ సమాన అవకాశాలు అభివృద్ధిని లభింపచేయడానికి సోషలిస్టు సమాజవ్యవస్థ స్థాపన లక్ష్యంలో ముందడుగు వేస్తున్నాం.

ఇంకా గ్రామాలలోగల అజ్ఞానం దారిద్ర్యం నిర్మూలించి గ్రామాల అభివృద్ధి పరచాల్సి ఉన్నది. దేశములో అధికభాగం ప్రజఉండే గ్రామాలు అభివృద్ధిపరచ బడినప్పుడే స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ లభించినట్టు. మన దేశములో ఏటక్కడ పొరపాటు వెనుకబడిఉండరదనే ప్రభుత్వ లక్ష్యం. ఎడ్యుకేషన్ సొసైటీ నూరుస్థానాలతో ప్రారంభించిన ప్రదర్శన ఇప్పుడు వెయ్యి స్థానాలకు పైగా పెరిగినందుకు సంతోషముగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న ప్రగతికి ప్రత్యక్షనిదర్శనం ప్రజా సహకారంతో ప్రతిరంగంలో నయినా అభివృద్ధిని సాధించవచ్చునడానికి ఈ పారిశ్రామిక ప్రదర్శన నిదర్శనం.

చైనా దురాక్రమణను పారద్రోల డానికి సిద్ధంకండి

హైదరాబాదునగరంలో కాంగ్రెసుఎన్నికల ఉద్యమాన్ని ప్రారంభిస్తూ ప్రజలకు మొరార్జీ దేశాయ్ పిలుపు

హయిదరాబాదు, జనవరి 1

పోర్చుగీసువారి అధీనములో వున్న గోవా పరిపాలనకు ప్రాంతాలకుస్వాతంత్ర్యం లభించటంతో దేశములో బహుకాలముగా అపరిష్కృతముగా వున్న గోవాసమస్య పరిష్కారమైందని వలసపాలన నుంచి విముక్తి చెందిన గోవా ప్రజలు భారత ప్రజలతోపాటు చైనా ఆక్రమించిన భాగాలను కైవసం చేసుకొనుటలో నిమగ్నం కావాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడిక్కడ అన్నారు.

ఆయన నగరంలో ఎన్నికలప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాష్ట్రశాసనసభకు పోటీ చేయుటకై 8 వందల మంది అభ్యర్థులను ఎంపిక చేసిందని తెలియచేశారు. నేటి సాయంత్రము ప్రతాపగిర్జీ కోటలోజరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారప్రారంభోత్సవసభకు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడిపళ్ళంరాజు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య యీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెసు దేశంలోప్రాచీనజాతీయ సంస్థగా పేరుపొందటమే కాక పూజ్య గాంధీజీనాయకత్వాన ప్రజోద్యమాలు నిర్వహించి 14 యేండ్లనాడు భారత దేశానికి స్వరాజ్యాన్ని సాధించి పెట్టి తిరిగి యీనాడు తననువిశ్వసించిఓటు యిచ్చి బలపరుచుమని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నదని శ్రీ మొరార్జీ తమప్రసంగములో పేర్కొన్నారు. ఈ పథ్నాలుగేండ్ల కాలంలో అధికారంలో వుండి ప్రణాళికాబద్ధమైన పంథా ననుసరించి దేశ ప్రగతికై కృషి చేసింది. ఇతర దేశాలు ఒక రాజ్యాంగమంటూరూపొందించుకోలేకపోయినవి. భారత దేశం బహు స్వల్పకాలములో స్వతంత్రత వచ్చిన మూడేండ్ల వ్యవధిలో తన రాజ్యాంగాన్ని తయారు చేసుకొన్నదని చెప్పారాయన.

ఇంకా పాకిస్తాన్ గురించి ఆయన ప్రస్తావించి యీదేశం యిన్ని యేండ్లు గడిచినా కొత్త రాజ్యాంగం ఏర్పాటు చేసుకోలేకపోయింది. సోవియట్ రష్యా పరిధైన రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి 18 యేండ్లు పట్టింది. దేశ ప్రజలకు తినడానికి తిండి, కట్టడానికి బట్ట వుండటానికిఇల్లు తగువిద్యా సంస్కారం బహు స్వల్పకాలంలో లభింపచేయుటకై భారత ప్రభుత్వం కృషి చేయుటకై కాంగ్రెసు సంస్థ దేశాన్ని సోషలిస్టు సమాజ వ్యవస్థగా రూపొందించుటకు పూనుకొన్నదని శ్రీ మొరార్జీ చెప్పారు.

గడచిన యీ మూడేండ్లలో అన్ని రంగాలందు ఆహారోత్పత్తితోసహా అభివృద్ధి సాధించబడినదని అందరికీ పరిపడే ఆహారం ఉత్పత్తి అవుతున్నదని ఒకప్పుడు కాయగనురులు తినే ఆదివాసులు కూడ యిప్పుడు వరి అన్నం తింటున్నారని తీరి దృష్ట్యా దేశంలో వస్తువుల కొనుగోలుశక్తి పెరిగిందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారాయన.

ఇతర రాజకీయ వర్గాలను కాంగ్రెసుతో పోలిస్తే అవి లెక్కలోకి రావని కేంద్రార్థిక మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెసుకు, అనేక ప్రజోద్యమాలను నిర్వహించి విదేశీపాలన నుంచి దేశ ప్రజలకు స్వారాజ్యాన్ని సమకూర్చి పెట్టిన చరిత్ర కలదు ముస్లిం లీగు, హిందూ మహాసభ, జనసంఘం లాంటి కులమతసంస్థలను యీరాష్ట్రంలోని ఓటర్లు గమనించి ఉండాలని చెబుతూ యీ నగరంలో యిప్పుడు వున్న మజ్లిస్ యిత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థ నామ మాత్రావస్థలో వున్నదని దాని కీడు ప్రజలలో పలుకుబడిలేదన్న అభిప్రాయాన్ని వెల్లడించారాయన.

ప్రజాస్వామ్యవ్యవస్థగా కాంగ్రెసు రూపొంది తదితర రాజకీయ వర్గాలు పార్లమెంటరీ రాజకీయ వ్యవహారాలలో ప్రవేశించి పరిపాలనాధికారాలను స్వీకరించే అవకాశాలను కల్పిస్తున్నది. ఈఅవకాశాన్ని వినియోగించుకొని కేరళలో కమ్యూనిస్టు కొంతకాలము రాష్ట్రపాలనను నిర్వహించారు. దాని ఫలితం అందరికీ తెలిసినదే. ఈ పరిస్థితులను గమనించి ప్రతి ఒక్కరు స్వతంత్ర పార్టీతోసహా కాంగ్రెసు ప్రతిపక్షవర్గాల పోకడను వాటి పంథాను అవగతం చేసుకోడానికి ప్రయత్నించాలి. స్వతంత్ర పార్టీని గురించి చెప్పాలంటే అది ప్రతి విషయంలో ప్రకృతిని అభివృద్ధినిరోధించే సంస్థగా రూపొందిందని దాని విధానాలను పేర్కొని వాటిని కేంద్ర ఆర్థిక మంత్రి విమర్శించారు. కాశ్మీర్ సమస్యను గురించి ఆయన పేర్కొంటూ ఈ విషయంలో ప్రజలు తొందర పడరాదని పరిస్థితులను అప్రమత్తతతో పరిశీలించాలని ఆయన హితవు చెబుతూ కాంగ్రెసు దేశ పరిపాలనాధికారంలోకి రావడానికి ఎన్నికలలో ప్రజలు సహకరించాలని ఆ విధముగా జరిగిన నాడు కాంగ్రెసు సంస్థ ప్రజలకు మంచి చేయడానికి వీలేర్పడుతుందన్న భావాన్ని వ్యక్తం చేశారు. సభలో కేంద్ర మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ప్రసంగించుటకుముందు ఆయనకు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడిపళ్ళంరాజు స్వాగతం చెప్పారు. వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపరచవలసిందని జంటనగరాల ప్రజలకు విజ్ఞప్తి చేశారాయన. (ఎ.ఎన్.ఎస్.)

కేరళలో తప్పుచేశాం

హైదరాబాద్, జనవరి 1

కేరళలో కాంగ్రెస్ ముస్లిం లీగ్‌తో చేతులు కలిపి తప్పుపనే చేసింది ఇకముందు తప్పిదాన్ని చేయం అని ఇక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీదేశాయి అన్నారు.

కేరళలో అప్పటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులను అధికారంనుండి దింపేందుకు ఆ విధంగా చేయాల్సి వచ్చిందన్నారు వీరు.

కొండ జిల్లాలకై ప్రత్యేక రాష్ట్రం

ఏర్పరచబడదని ప్రధానిచెప్పారు

స్పష్టీకరణ

షిల్లాంగ్, జన 1

ప్రస్తుత అస్సాం రాష్ట్రం నుండి కొండ జిల్లాలకై ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడంజరుగదోయని ప్రధాని నెహ్రూ స్పష్టీకరించారు ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇట్టి రాష్ట్రం వల్ల కొండప్రజల ఇబ్బందులు పెరిగి వారి ఆర్థిక దుస్థితి ఇంకా పెరుగగలదన్నారు.

బస్సు ప్రమాదంలో 20 మందికి గాయాలు

నెల్లూరు, జనవరి 1

కావలి ఉదయగిరి మధ్య నడిచే బస్సు ప్రమాదానికి లోనయినందువల్ల ఇరువురి మరణ ప్రయాణికులు గాయపడినారు. వీరిలో ఐదుగురి స్థితి తీవ్రముగా ఉన్నది. ఈ బస్సు ముందు టైరు విరిగినందు వల్ల ఈ ప్రమాదం జరిగింది

కాంగ్రెస్‌నుండి 1400మంది స్వతంత్రపార్టీలోకి

ఇందోర్, జనవరి 1

మధ్యభారత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీచంద్ చౌదరి నాయకత్వంలో 1వందల కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ సంస్థనుండి వైదొలగి స్వతంత్ర పార్టీలో చేరారు.

దేశమంతటా ఒకేతరహా విద్యాబోధన

త్వరలో రాజ్యాంగ స్థాయి కల్పించాలని డా॥ శ్రీ మాలి

జైపూర్, జన 1

ఇంతవరకు విడిపడిగా వున్న విద్యాశాఖ అఖిల భారత స్థాయిలో విద్యాశాఖగా నెలకొల్పబడానని దీనివల్ల కేంద్ర రాష్ట్రములస్థాయిలో ఒకే మాదిరి విద్యావిధానం అమలు జరుగుటకు వీలేర్పడుతుందని కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీ మాలి నిన్న యిక్కడ అభిప్రాయం వెల్లడించారు.

డా॥ శ్రీమాలి విద్యాశాఖ కేంద్ర సలహా సంఘ 2 వ సమావేశంలో ప్రసంగిస్తూ సమన్వయ దృక్పథంతో విద్యాశాఖ పూర్వార్థాలకి సంబంధించిన పథకాల అమలుకు కేంద్ర రాష్ట్రాల భాగస్వామిత్వాల క్రింద ప్రయత్నాలు యిదివరకే ప్రారంభం చేయబడినవన్నారు. అతి ముఖ్యమైన దీనికి రాజ్యాంగపు ప్రతిపత్తి కల్పించే సమయ మానన్నమైనదని ఆయన పేర్కొన్నారు.

.....

శ్రీఎన్. జి. రంగా తెనాలినుండి పోటీ చేయరట

ఆయన ఒంగోలుకు మారితే అక్కడి కమ్యూనిస్టు అభ్యర్థి ఉపసంహరణ

(స్వ. వి)

గుంటూరు, జన 1

తెనాలి పార్లమెంటు సీటుకు స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఎన్. జి. రంగా పోటీచేయటం లేదని ఆయన ఒంగోలు నుంచి పోటీ చేయమన్నారనీ. ఒంగోలులో కమ్యూనిస్టు అభ్యర్థియైన శ్రీ నారాయణస్వామి ఉపసంహరించుకొంటారనీ, ఇదంతా స్వతంత్ర కమ్యూనిస్టు పార్టీల ఒప్పందం ఫలితంగా జరుగుచున్న ఏర్పాట్లని తెలుస్తున్నది. తెనాలి పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థి ఎన్. వి. ఎల్. నరసింహారావు

పోటీనుంచి అభ్యర్థిగా శ్రీ వి. వి. ధానంగారు గుంటూరు పట్టణ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్నారు. పత్తిపాడులో స్వతంత్రులుగా పోటీ చేస్తున్న శ్రీ వాగయ్యను సోషలిస్టు పార్టీ బలపరుస్తున్నది.

... ...

గుంటూరు జిల్లాలో నీ తెనాలి, రేపల్లె తాలూకాలలోని 270 ఎకరాలకు రెండవపంట నిమిత్తం చెట్ల సంవత్సరం నీరు సప్లయి చేయబడుతుందని. ఈ సప్లయి అనేది అత్యధికభాగం రేపల్లె తాలూకాకు అందుతున్నదనీ. జిల్లాకలెక్టర్ శ్రీ కాగితపాటి కుమార్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

... ...

నెహ్రూనగరీలో పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ రామన్ గారు కొత్తగా సబ్‌పోస్టాఫీసును తెరిచారు. ఇప్పుట టెలిగ్రాఫ్ సౌకర్యాలుగూడా గలవు.

... ...

గుంటూరుజిల్లాలో వెయ్యికమ్యూనిటి రేడియో సెట్లుగలవనీ, ఈఏడాది 8వ వరకు ఈ సంఖ్య పెరుగగలదనీ, రాష్ట్రంమొత్తంమీద 6000 వరకు ఈ సెట్లుగలవనీ, అసిస్టెంటు రేడియో ఇంజనీరు మా విలేఖరితో మాట్లాడుచూ అన్నారు.

కువైత్‌లో ఎన్నికలు

కీవిట్, జనవరి 1

కువైత్ శాసనసభ యొక్క ఇరవది స్థానాలకు 75 మంది అభ్యర్థులు తొలిసారిగా జరిగిన ఎన్నికలలో పోటీ చేశారు. ఇరువది ఒక్క సంవత్సరాలకు పైబడి చదవను వ్రాయను వచ్చిన యువకులకు మాత్రమే కువైత్ రాజ్యాంగం ఓటింగ్ హక్కునిచ్చింది. ఇక్కడి జనాభాలో 82 వేల మంది విదేశీయులు పోలీసులు సైనికులు ఉన్నందున వీరికి ఓటుహక్కు లేదు.

—...

మత్స్య పారిశ్రామికులకు సహకార శిక్షణ తరగతులు

హైద్రాబాద్, జనవరి 1

హైద్రాబాదు కోఆపరేటివ్ సెంట్రల్ యూనియన్ ఆవరణలో యేర్పాటు చేయబడ్డ మత్స్య పారిశ్రామికుల సహకార శిక్షణ తరగతులను గత నెల 28న రాష్ట్ర లఘుపరిశ్రమలు అబ్కారీ శాఖలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీ మాధవరావు అవ్వారి అధ్యక్షత వహించారు. సభ ప్రారంభం కావటానికి ముందు శ్రీ ఎస్. బాలయ్య అతిథులకు, ఆహూతులకు స్వాగతం చెప్పారు. శ్రీ ప్రేమ్‌చంద్ మహేంద్ర యీ శిక్షణ తరగతుల పథకము గురించి వివరించారు. శ్రీ పి. ఎల్. పాపయ్య వందన సమర్పణ చేశారు.

స్థిర సం॥ మార్గశిర బ॥ ఏకాదశి రా 12-57 విశాఖ తె 5-52 వ వ 11-7 మొ: 12-45 వరకు (శాలివాహనశకము: 12-10-1888) 2-1-1989 మంగళవారము

"వార్షణంబును మానంబు నమర్షము నపరాధమును సమదభావము నుత్కర్షాపకర్షచింతలు నార్ష సమాచారమున నిరస్తగుణంబుల్".

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 35280

2 జనవరి 1989

మంగళ వారము

క్రొత్త పరిశ్రమలకు లైసెన్సులు

—(o)—

క్రొత్త పరిశ్రమలను స్థాపించుటకు లైసెన్సులు యిచ్చునపుడు వెనుక ముందులు చూచి జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయించ వలయుననియు, తొందరపాటు పనికి రాదనియు ప్రణాళికా సంఘము కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖకు సలహా యిచ్చియున్నది. ప్రణాళికా సంఘము చేసిన సలహా సమంజసముగానే యున్నదని చెప్పవచ్చును. ప్రణాళికాసంఘము కొత్త పరిశ్రమలకు లైసెన్సులు యిచ్చే విషయము మీద కొంత ఆలస్యముగానే శ్రద్ధ వహించిన దనవలెను. ఈ విషయమును గూర్చి చాలా రోజులకు ముందే నిర్ణయమును తీసుకొనవలసి యుండెను. తృతీయ ప్రణాళిక ప్రథమ సంవత్సరములోనైనా ప్రణాళికా సంఘము కొత్త పరిశ్రమల విషయమున దృష్టిసిలిపి యిట్టి నిశ్చయమునకు వచ్చుట సక్రమమైన ఆర్థికాభివృద్ధికి దోహదము కాగలదు. ఈ దశలో కొత్త పరిశ్రమలను విరివిగా స్థాపించుటకు అడ్డు తగిలినచో తృతీయ ప్రణాళిక అంచనాలకు భంగము కలుగునను భయము లేకపోలేదు. కాని అట్టి భయ సందేహాలకు యేమాత్రమును ఆస్కారము లేదు; ఎందుకనగా యిదివరకు పనిచేయుచున్న పరిశ్రమలలో గరిష్ఠ ప్రమాణమున ఉత్పత్తి జరుగుటలేదు. అందువలన పాత పరిశ్రమలనే పూర్తిగా వినియోగించుకో గలిగినచో తృతీయ ప్రణాళికలోని అంచనాలకు అనుగుణముగా ఉత్పత్తిని సాధించవచ్చును.

కొత్త పరిశ్రమలను స్థాపించ వలయుననే ఉబలాటముఉండుట వలన ప్రయోజనము కలుగదు. పరిశ్రమలను స్థాపించిన తరువాత విదేశీ సరుకుల పోటీకి తట్టుకొనే విధముగ ఉత్పత్తి కొనసాగవలసి యుండును. మన దేశమున పరిశ్రమలు సంవత్సరమున చాలా భాగము పని లేకుండా పడియుండుచున్న ఉదాహరణములున్నవి. తగినంత విద్యుచ్ఛక్తి, కావలసినంత ముడిసరుకు, అవసరమైన రవాణా సౌకర్యాలు లేకపోవుట వలన పరిశ్రమలలో క్రమముగ పని జరుగుటలేదు. పూర్తికాలమును పరిశ్రమలలో ఉత్పత్తిని కొనసాగించి సంపూర్ణముగ పనియోగించుకొనజాలక పోయినచో ఫలితాలు లాభప్రదముగా నుండవు; ఉత్పత్తి ఖర్చులు కూడా విపరీతముగా నుండగలవు. విరివిగా పరిశ్రమలను స్థాపించి దేశమును పారిశ్రామికీకరణము గావించవలెనను ఉత్సాహముతో ఫలితాలను విస్మరించుట శ్రేయస్కరము కాదు. విదేశీ ద్రవ్య మారకము మనకు మొదటినుండియు యెంతో అమూల్యమైనది. ఇప్పుడు మారిపోవుచున్న అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా విదేశీ ద్రవ్యమారకపు యిబ్బందులు యేర్పడే సూచనలుకూడా లేకపోలేదు. ఏవిధముగా ఆలోచించినప్పటికిని యిదివరకు ఉన్న పరిశ్రమలను గరిష్ఠ ప్రమాణాల వలన సంపూర్ణముగా సద్వినియోగము చేసుకొనుటకు ప్రయత్నాలు జరుపుట దేశ ప్రయోజనాల దృష్ట్యా ఉత్తమముగా నుండగలదు.

గ్రామాధికారుల ఆందోళన

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల యందలి ఒకలక్ష మూడువేలమంది గ్రామాధికారులు, గ్రామనౌకరులు తమ హక్కుల కొరకు కొద్దిరోజుల నుండి చేయుచున్న ఆందోళనను రాష్ట్ర ప్రభుత్వ మంత్రిమండలి సానుభూతితో పరిశీలించి పరిష్కార మార్గమును సూచించినది. తమ డిమాండ్లను ప్రభుత్వము పరిశీలించనిచో 1962 జనవరి ఒకటవ తేదీనుండి సహాయ నిరాకరణముచేసి ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింపజేయుటకు చేసియున్న నిర్ణయమును యిప్పుడు గ్రామాధికారులు మార్చుకోగలరని ఆశించుచున్నాము. సకాలమున రాష్ట్ర మంత్రిమండలి ఉన్నితన్ కమిటీ సిఫారసులను అనుగుణముగా సాలీనా 86 లక్షల మేరకు గ్రామాధికారులు, నౌకరులకు తాత్కాలిక సహాయాన్ని అందచేయుటకు చేసిన నిర్ణయాన్ని మేము అభినందించుచున్నాము. ఉన్నితన్ కమిటీ చేసిన మిగతా సిఫారసులను కూడా రాష్ట్ర ప్రభుత్వము కొద్ది రోజులలోనే పరిశీలించ గలదని భావించవచ్చును. రాష్ట్ర మంత్రివర్గము గ్రామాధికారుల కోరికలయెడ మిక్కిలి సానుభూతిని కనబరచుచున్నది. అందువలన గ్రామాధికారులు, గ్రామనౌకరులు అనాలోచితముగ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొని ఎన్నికల కార్యక్రమమునకు విఘాతము కలిగించుట సమంజసముగా నుండదు. సంప్రదింపులు జరిపి గ్రామాధికారులు తమ హక్కులను సాధించుకొనుటకు అవకాశములు కలవు. రాష్ట్ర మంత్రిమండలి తాత్కాలిక సహాయము నిచ్చుటకు చేసిన నిర్ణయమును పాటించి ఆంధ్ర తెలంగాణా గ్రామాధికారులు, గ్రామనౌకరులు రాష్ట్రప్రభుత్వమునకు తోడ్పడగలరని ఆశించుచున్నాము.

చలిదెబ్బకు 6 గురి మృతి

రన్‌బాద్, డిసెంబరు 31

గత మూడు దినాల్లో చలిగాలికి ఆరుగురు చనిపోయారు. వీరిలో ముగ్గురు బల్లియిపూర్ లోను మిగతా వారు సింధిలోను చనిపోయారు.

రాజేంద్రనగర్ వ్యవసాయక కార్మిక సంఘం కార్మికుల కోర్కెలను ఒప్పుకొనక పోయినచో జనవరి 16న లాంఛన ప్రాయముగా సమ్మె చేయ నిశ్చయించినది. జీతాలు, కొందరి కార్మికుల తజాదిలాల నావుటకై ప్రభుత్వమునకు ఒక మెమొరాండం అందచేయుటకుకూడా నిశ్చయించినది.

లండన్ ట్రెఫాల్గర్ స్క్వేర్‌లో క్రిస్టమస్ దృశ్యం. దీపాలకృతమైన క్రిస్టమస్ వృక్షాన్నికూడా చూడవచ్చు.

ప్రజల్ని అసంతృప్తికి గురిచేసే వారికి అస్తిత్వం ఉండదు

వికేంద్రీకరణ పథకంక్రింది అధికారులకు అనధికార ప్రతినిధులకు గవర్నర్ హెచ్చరిక

గుంటూరు, జనవరి 1

సామాన్యమానవుని పరిస్థితిని అభివృద్ధిపరిచే పరమలక్ష్యంతో జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల ద్వారా అధికార వికేంద్రీకరణం ఉద్దేశించబడిందనీ అధికారాసక్తి వచ్చిన వారు తమ దుశ్చేష్టల ద్వారా యీ లక్ష్యాన్ని విస్మరిస్తేమోత్రం వికేంద్రీకరణ ప్రయోగం విఫలమయిపోతుందనీ గవర్నర్ శ్రీ సచార్ హెచ్చరించారు.

గవర్నర్ శ్రీ సచార్ సతీసమేతముగా కృష్ణాజిల్లా పర్యటన అనంతరం నిన్నయిక్కడికి వచ్చారు. నిన్న సాయంత్రం గుంటూరుజిల్లా పరిషత్తు వారు గవర్నర్‌కు స్వాగతపత్రము సమర్పించారు.

ఈ సన్మానసభలో ప్రసంగిస్తూ శ్రీ సచార్ ఈ నూతన వ్యవస్థలో ప్రభుత్వాధికారికి, అనధికార ప్రతినిధికి మధ్య ఏమీ సంఘర్షణకు అవకాశములేదనీ పరిపాలనా నిర్వహణలో ఇరువురకూ సమానబాధ్యతలుకల్పించబడ్డాయనీ అధికారిగానీ అనధికార ప్రతినిధిగానీ జాతికి విశ్వాస పాత్రంగా ఉండాలనీ హృదయ పూర్వకంగా పనిచేయాలనీఉద్బోధించారు. మునుపు ఉద్యోగులంటే విదేశీ ప్రభుత్వపు ఏజంట్లుగా ఉండేవారనీ యీనాడు పరిపాలనాయంత్రాంగంలోని ఎవరు గానిప్రజల్ని అసంతృప్తిపాలుచేసినిలువజాలరనీ గవర్నర్ పేర్కొన్నారు

మరోసభలో భారత కామర్స్ ఛేంబర్ గుంటూరు శాఖవారు గవర్నర్‌కు ఒక మెమొరాండం సమర్పించారు. తు సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సచార్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం హరిజనులకంగా వెనుకబడి ఉన్నట్లు చెప్పడంలో సత్యం లేదన్నారు. స్థానిక పరిస్థితుల వల్లనే కొన్ని రాష్ట్రాలు ఎక్కువ ప్రగతి పథంలో ఉన్నాయన్నారు.

ఒకవంక పన్నులు తగ్గించాలనీ ఆందోళనచేస్తూ మరోవంక అధిక సౌకర్యాల్ని కోరడం సరైన పద్ధతి కాదంటూ శ్రీ సచార్ ప్రజలు పన్నులరూపంలో అందచేసే నిధుల నుండే ప్రభుత్వం ఏమయినా వ్యయం చేసే అవకాశం ఉంటుందన్నారు. వ్యాపారస్తులు, కామర్సు ఛేంబర్ వారు దేశాభివృద్ధి కార్యక్రమాల కయ్యే ధనాన్ని సేకరించి ఇచ్చేట్లు అయితే ఒక్క కలంపోటుతో తాము పన్నులన్నింటిని రద్దుచేసి పారవేయగలనని శ్రీసచార్ పేర్కొన్నారు.

కామర్స్ ఛేంబర్ మెమోరాండంలో గుంటూరు ప్రాంతానికి ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమనికూడా అభ్యర్థించబడింది.

మూడో ప్రణాళికలో కుటుంబ నియంత్రణకు 27 కోట్లు

న్యూఢిల్లీ, జన 1

మూడవ పంచవర్ష ప్రణాళికలో కుటుంబ నియంత్రణకు రూ. 26,97,67,000 కేటాయించారని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక నిర్యాణలర్ లో పేర్కొన్నారు. దీనిలో కేంద్రానికి రూ. 2,000 లక్షలును, రాష్ట్రాలకు రూ. 687.67 లక్షలును కేటాయించారు.

కుటుంబ నియంత్రణలో ఎక్కువ సౌకర్యములు కలిగించుటకై ఖర్చులలో సిబ్బందిలో కొన్ని సవరణలను చేయబడ్డాయి. పట్టణ ప్రాంత క్లినిక్‌లలో ఒక స్త్రీ, ఒక పురుష సంఘసేవకులు ఉండాలని నిర్ణయించబడింది.

సంచార కుటుంబ నియంత్రణల క్లినిక్‌ల నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సౌకర్యము కలిగించాలని కూడా నిర్ణయించబడింది.

జనసంఘం పోటీపరిస్థితి

మద్రాసు, జన 1

ఒక్క ఒరిస్సాలో తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాల నుండి 1400 అసెంబ్లీ స్థానాలకు 225 లోకసభ స్థానాలకు భారతీయ జనసంఘం పోటీచేస్తుందని ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ ఇక్కడ వెల్లడించారు మద్రాసు రాష్ట్రంలో జనసంఘం కొన్ని నిర్ణీత స్థానాలలో కృషిని కేంద్రీకరించదలుస్తున్నటు కూడా ఆయన అన్నారు.

లోకసభ స్పీకర్, రాష్ట్ర శాసన సభల స్పీకర్లకు పోటీ ఉంచరాదన్న సంప్రదాయాన్ని జనసంఘం బలపరుస్తుందని కూడా ఆయన అన్నారు. ఆలిండియా రేడియో ద్వారా వివిధ రాజకీయ పక్షాల ఎన్నికల ప్రచార సౌలభ్యం గురించి ప్రస్తావించి ఆయన అన్ని పక్షాలకు ఒకే రీతి సౌకర్యాలివ్వాలని కోరారు.

ఇరాక్ ప్రభుత్వ చర్యలకు కువైత్ నిరసన

కెయిరో, జనవరి 1

ఇరాక్ ప్రభుత్వం తనకు తీరని నష్టాన్ని కల్పించాలన్న ఉద్దేశముతో సైనికదళాలను సమీకరిస్తూ అదేపనిగా బెదిరిస్తున్నదని పేర్కొంటూ కువైత్ అరబ్‌లీగ్‌కు తీవ్రనిరసనను నిన్న తెలిపిందని లీగ్ అసిస్టెంట్ సెక్రెటరీ జనరల్ సయ్యద్ నోఫల్ ప్రకటించారు.

ప్రభుత్వానికి ఖమ్మం మునిసిపాలిటీ అప్పు దరఖాస్తు

హైద్రాబాద్, జనవరి 1

ఖమ్మం మునిసిపాలిటీ, రాష్ట్ర నిధుల నుండి 62-63 సంవత్సరాల మధ్యన రెండువేలరూపాయలు అప్పు అడిగినది. దీనిని మాస్టర్ ప్లానులోని ప్రగతి కార్యక్రమముల అమలుకయి వెచ్చించబడును.

(ఎ. ఎన్. ఎస్.)

భూముల కిష్టపడని వారికి రూ. 10 వేలు

గ్రాంటు

మంజూరు చేయాలని తెలంగాణారాజకీయ బాధితుల అభ్యర్థన

హైద్రాబాద్, జనవరి 1

తెలంగాణా రాజకీయ బాధితుల సంఘ కార్యవర్గం నిన్న యిక్కడ శ్రీ కృష్ణాచార్య జోషీ అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు యీక్రింది సభ్యులతో కూడిన ఒక రాయబార వర్గాన్ని పంపి తద్వారా తానీ సమావేశములో తీసుకొన్న నిర్ణయాలను ప్రభుత్వ దృష్టిలోకి తీసుకురా నిశ్చయించింది.

వ్యవసాయవృత్తి నవలంబించుటకు యిష్టపడని రాజకీయ బాధితులకు ఉత్తరప్రదేశ్‌లో మాదిరి తలొక రూ. 10వేలు మొత్తాన్ని గ్రాంటు రూపంలో యివ్వవలసినదని ప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గం మరో తీర్మానం చేసింది.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీయుతులు రామమూర్తినాయుడు, అచ్యుతరెడ్డి ఎం. ఎల్. ఏ, కె. శ్రీనివాసరావు, యం. బుచ్చయ్య, కాటం లక్ష్మీనారాయణ వ్యవసాయ యోగ్యమయిన పోరంబోకు భూములు అందుబాటులో లేనందున కంచెలు, షికాగ్రహాలు రిజర్వుకాని అడవులకు చెందిన భూములను రాజకీయ బాధితులకు కేటాయిస్తూ యిక్కడి భూములు ఆంధ్రప్రాంతంలో మాదిరి సారవంతమైనవిగానందున తెలంగాణా ప్రాంతానికిచెందిన రాజకీయ బాధితులకు 10 ఎకరాలు మాగాణి, 25 ఎకరాల మెట్టభూములను మంజూరు చేయవలసిందని తెలంగాణా రాజకీయ బాధితుల సంఘ కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానము చేసింది.

ఐక్యరాజ్యసమితి వైఫల్యం: దక్షిణాఫ్రికా ప్రధాని విచిత్ర వాదన

కేప్‌టౌన్, జనవరి 1

ఐక్యరాజ్యసమితి స్థానే ఒక క్రొత్త సంస్థ అవసరమనిపిస్తున్నదని ఆర్థిక సుస్థిరతగలిగి అనుభవంఉన్న పాతరాజ్యాలతోనే సమితి పునర్వ్యవస్థీకరింపబడాలని దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ హెన్రిక్ వెర్వోర్డు గతరాత్రి నూతన సంవత్సర సందేశమిస్తూ సూచించాడు.

ప్రపంచ శాంతి స్థాపనకు ఐక్యరాజ్యసమితి విఫలమైందనీ అయినా కొన్ని ఆశాజనక సూచనలు ప్రపంచంలో లేకపోలేదనీ ఆతడు తెలిపాడు.

సమితి వైఫల్యానికి డా॥ వెర్వోర్డు చూపిన కారణాలు ఇవి:

(1) బ్రిటన్, అమెరికాల పట్ల కక్ష సాధించేందుకు పాశ్చాత్య ప్రపంచాన్ని ధ్వంసం చేసేందుకు రష్యా ప్రయత్నించడం (2) తన ప్రయోజనాల నిమిత్తం ఆఫ్రికాల్లో "అశుభం ఎరుగని" దేశాన్ని రష్యా పోత్సహించడం (3) రష్యా చేతుల్లో మోసపోతున్నామని పాశ్చాత్య దేశాలు గ్రహించ కుండా బడుగు రాజ్యాలకు సహాయాలు చేస్తుండడం.

బస్సు ప్రమాదంవల్ల క్విలన్‌లో 85 గురికి గాయాలు

క్విలన్, డిసెంబర్ 31

గతరాత్రి ఇచట ఒక పాసింజర్ బస్సు మూడు పైర్లువగిలి రోడ్డుప్రక్క దీపస్తంభం మరియు చెట్టుతో ఢీకొన్న ఫలితంగా 85 గురు గాయపడినారని, గాయపడినవారిలో 5 గురు ప్రమాదస్థితిలో నున్నారని పోలీస్‌వల్ల సమాచారమందింది. బస్సు డ్రైవరు, కండక్టరు కూడ గాయపడినవారిలోనున్నారు.

కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ వారివిందు

విజయవాడ, జనవరి 1

ఇటీవల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా పనిచేసి హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరుగా నియమింపబడిన శ్రీ అమంచర్ల రామమూర్తి, ఇప్పటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ కె. నరసింహరాజుల గౌరవార్థము కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్ల సంఘం వారు డిసెంబరు 28 రాత్రి గొప్ప విందు చేశారు. కార్యదర్శి శ్రీ పొట్లూరి గోపాలకృష్ణయ్య ముఖ్య అతిథులకు పూలమాలలు వేసి పరిచయము చేశారు.

ఈ విందుకు ఆంధ్రప్రదేశ్ రైసు మిల్లర్ల సంఘము అధ్యక్షులు శ్రీకురిశేటి నాగభూషణం, విజయవాడ రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ చింతా సత్యారావు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి శ్రీ యద్దనపూడి రామబ్రహ్మం ప్రభృతులు హాజరైనారు.

బహుశా బుద్ధివచ్చినట్లు చెబుతుందేమో

మళ్ళీ కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ భద్రతా సంఘానికి నివేదిస్తే ఇంతకన్నా చెప్పాల్సిందేమీ ఉండదని శ్రీ మీనన్

బొంబాయి, జనవరి 1

కాశ్మీర్ సమస్యను మళ్ళీ భద్రతా సంఘానికి నివేదించదలుస్తున్న పాకిస్తాన్ బహుశా యీసారి తాము దురాక్రమణ జరిపినట్లు గ్రహించామనీ తాము వైదొలగదలుస్తున్నామనీ తెలుపదలుస్తుందేమోనని రక్షణమంత్రి శ్రీకృష్ణమీనన్ నిన్న సాయంత్రము ఒక బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.

ఇంతకన్నా ఇప్పుడు కాశ్మీర్ సమస్యపై కొత్తగా భద్రతా సంఘానికి చెప్పవలసిందేమీలేదని శ్రీ మీనన్ ప్రస్తావించారు. నిన్న తనప్రసంగంలో ఎక్కువ భాగము ఆయన గోవా విజయచర్యను గురించే వివరించారు.

యుద్ధవిరమణ రేఖను మన్నించాలన్న ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని అడుగడుగునా ఉల్లంఘించే దేశానికి భద్రతాసంఘానికి వెళ్ళి చెప్పకోడానికి హక్కెక్కడిదని శ్రీ మీనన్ పాకిస్తాన్ విషయము ప్రస్తావించినప్పుడు ప్రశ్నించారు. యుద్ధవిరమణ రేఖదాటి భారత ప్రాంతములోనికి రావడము ఇప్పటివలె తరుచుగా సాగించేట్లయితే జాగ్రత్త అని పాకిస్తాన్‌కు శ్రీ మీనన్ హెచ్చరిక చేస్తూ పాకిస్తాన్ రెచ్చగొట్టినంత మాత్రాన మనము తీవ్రచర్యలకు పూనుకోమన్నారు.

ప్రపంచ న్యాయ స్థానములో ఇన్నాళ్ళు న్యాయమూర్తిగా పనిచేసిన జఫుల్లాఖాన్ తిరిగి ఐక్యరాజ్యసమితికి పాకిస్తాన్ ప్రతినిధిగా వస్తుండడాన్ని పేర్కొని శ్రీ మీనన్ "ఇన్నాళ్ళు న్యాయాన్యాయాలతో తలముక్కలైపోయిన జఫుల్లాఖాన్ తమ ప్రభుత్వము కాశ్మీర్ వ్యవహారములో శాంతికి కృషిచేయగలదని భద్రతా సంఘానికి చెప్పగలడనే ఆశిస్తున్నాను" అన్నారు. పరస్పరం శాంతితో ఇరుగుపొరుగు దేశాలుగా మనగలిగితేనే ఇండియా, పాకిస్తాన్లు అభివృద్ధి చెందగలవనీ సైనిక కూటముల ద్వారా యీ ఉపఖండ ప్రాంతానికి యుద్ధపరికరాలూ, సర్వవినాశన పరికరాలూ చేర్చబడుతున్నందున ఆ పరికరాల్ని త్రోసి పారవేయవలసిన పరిస్థితి రాగలదనీ పాకిస్తాన్‌కు స్నేహరాజ్యాలయిన సైనిక కూటముల వారు గమనించాలనీ శ్రీ మీనన్ తన ప్రసంగములో తెలిపారు.

గోవా విజయచర్యను గురించి పేర్కొంటూ శ్రీ మీనన్ వలస రాజ్యాధిపత్యము క్రమముగా తొలగింపబడుతున్నందున ఐక్యరాజ్యసమితిలో ఆ రాజ్యాల బలము తగ్గిపోయి అవిధముగా సమితి బలహీనపడుతున్న మాట వాస్తవమే కాబట్టి సమితి పునర్నిర్మాణము ద్వారా సమితిని బలపరచాలని వివరించారు.

ఐక్యరాజ్యసమితి యీ మధ్య ప్రపంచములో ఎక్కడ గాని వలస రాజ్యాలు ఉండరాదని తీర్మానము చేసినప్పుడు ఒకదక్షిణాఫ్రికా మినహా వలస రాజ్యాధిపత్య దేశాల స్నేహ దేశాలు కూడా ఆ తీర్మానానికి వ్యతిరేకముగా ఓటుచేయలేదన్న విషయం గుర్తించాలని శ్రీ మీనన్ అన్నారు.

ఖమ్మం బేసిక్ ట్రేనింగ్ స్కూలు సెక్టర్ ఉపాధ్యాయ సంఘం

ఖమ్మం, జన 1

ఖమ్మం బేసిక్ ట్రేనింగ్ స్కూలు సెక్టరు ఉపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశము అధ్యక్షులు శ్రీ కొమర్రాజు సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగింది.

కేంద్ర ప్రతినిధి శ్రీ కె. శ్రీకృష్ణమూర్తి ప్రభుత్వం అమలు పరచబూస్తున్న నూతన గ్రేడ్స్ విషయం లోగల లోపాలను తెలియ పరుస్తూ ఆ గ్రేడ్స్‌కు తమ సమ్మతిని తెలుపరాదని సూచించారు.

శ్రీయుతులు కె.ఎల్. శాంతయ్య, ఆర్. కృష్ణమూర్తి, వి. రంగయ్య, మరి ఏడుగురు కార్యవర్గ సభ్యులను అధ్యక్షులు నామినేటు చేశారు. ఈ మధ్యనే జరిగిన ఎన్నికలలో శ్రీయుతులు కొమర్రాజు సత్యనారాయణరావు అధ్యక్షులు, కె. గోపాల కృష్ణయ్య ఉపాధ్యక్షులు, ఎం. జానకి రామయ్య కార్యదర్శి, ఎస్. రామకృష్ణశాస్త్రి సంయుక్త కార్యదర్శి, వి. రామచంద్రరావు కోశాధికారిగా ఎన్నికైరి.

సోవియటు యూనియన్‌లో జనరల్ ఎన్నికలు

మాస్కో, జనవరి 1

సోవియట్ యూనియన్‌లో మార్చి 18 వ తేదీన జనరల్ ఎన్నికలు జరుగుతాయి. సుప్రీం సోవియట్ ఈ తేదీని జనరల్ ఎన్నికలకై నిశ్చయించింది.

జిత్తులమారి తోడేలు

పాట్నా, డిసెంబరు 31

కేంద్ర రైల్వేల మంత్రి జగజీవన్ రామ్ స్వతంత్రపార్టీని మేక ముసుగు తోడేలుగావర్ణించారు. ఐతేతో తోడేలుసాధారణమైనది కాదని చాలాజిత్తుల మారిదని ఈతను అన్నారు.

బిహార్ రాష్ట్ర కిసాన్ మహాసభలో ప్రసంగిస్తూ జగజీవన్ రామ్ పైవిధముగా పేర్కొన్నారు.

సూర్యాపేటలో ప్రైవేటు పారిశ్రామికవాడ

నిర్మాణ సన్నాహాలు ప్రారంభం

నల్లగొండ, జనవరి 1

సూర్యాపేటలో ప్రయివేటు పారిశ్రామికవాడను నెలకొల్పేపని ప్రారంభించబడినది.

18గురు రూ. 10,000 మూలధనములో చేర్చినారు. ఎస్టేటుకు భూమి కూడా సేకరించబడినది.

ఈ సంవత్సర బడ్జెటులో ఒకలక్ష రూపాయలు చేర్చుటకు పారిశ్రామిక శాఖ నిశ్చయించినది.

మూడవ పంచవర్ష ప్రణాళికలో నల్లగొండలో ఒక గ్రామీణ పారిశ్రామిక వాడను నెలకొల్పుటకు పారిశ్రామిక శాఖ ప్రతిపాదించినది. దీనికి 6 లక్షల రూపాయలు ఖర్చుగున.

(ఎ. ఎన్. ఎస్.)

వాడపల్లిలో సిమెంట్ ఫ్యాక్టరీ

సహకార పద్ధతులలో నిర్మించే సూచన

హైదరాబాదు, జనవరి 1

నల్లగొండజిల్లా వాడపల్లిలో ఒక సిమెంటు ఫ్యాక్టరీని సహకార పద్ధతిలో నిర్మించుటకు సమగ్ర పథకం రూపొందించబడినది. దీనికి ఒక కోటి రూపాయలకుపైగా దీని అమలుకు ఖర్చుగును. మిరియాలగూడా వద్ద కృష్ణా మూసీనదులు కలియుచోట క్వార్టు, సోపుస్టోను, పాలాదురాయి మరియు విలువగల ఖనిజములు దొరుకును. ఈ రాళ్ళను రసాయనిక శాలలో పరీక్షించగా ఎక్కువ శాతం కాల్షియం కార్బొనేటు, సిలికా కలదని తేలినది. ఇది సిమెంటు తయారు చేయుటకు అవసరము.

(ఎ. ఎన్. ఎస్.)

విజయవాడలో అరెస్టయిన 25 మంది విడుదల

జనవరి 6 వరకు ఇద్దరి రిమాండు

విజయవాడ, జనవరి 1

గవర్నర్‌ను అర్ధరాత్రి చూడగోరిన సందర్భంగా డిసెంబర్ 28వ తేదీ రాత్రి 11 గంటలకు అరెస్టు చేయబడిన వారిలో 25 మంది కోర్టు ముందు తమ విచారాన్ని వ్యక్తపరిచిన పిమ్మట సొంతపూచీ కత్తుపై విడుదల చేయబడ్డారు.

తుమాపణ కోరనందున శ్రీకొన్నుల గడ్డ రామలింగయ్య, శ్రీటి. బయ్యన రెడ్డి మాత్రం 2వ క్లాసు మేజస్ట్రేటుచే జనవరి 6 వరకు జుడీషియల్ రిమాండులో ఉంచబడ్డారు.

###

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం జనవరి 8

40.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 వి. ఎస్. అనంతరావు; వీణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-15 క్రికెట్ వ్యాఖ్య, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము' 1-00 మహిళా సమాజం, స్త్రీల కార్యక్రమం, 1-30 బాబూరావు; హిందూస్థానీ గాత్ర సంగీతం, 1-50 తె-వా 2-00 హైద్రాబాద్ బి. వ తె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు బివతె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-20 క్రికెట్ వ్యాఖ్య, 4-40 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రచార్ ఆంధ్ర భారత్ కే ప్రసంగ్: సంజయ్ కా దౌత్య ప్రసంగము (హిందీ) కె. కృష్ణమాచార్య, 7-30 హైదరాబాదు బి వతె, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి 8తె, 10-00 హైదరాబాదు బి వతె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైద్రాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వతె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వతె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 10-15 హైద్రాబాదు ఎ వతె, 12-10 వయొలిన్ త్రయము: 12-30 హైద్రాబాద్ ఎ వతె, 2-00 బి ఎస్. అనంతరావు: వీణ: 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-20 హైదరాబాదు ఎవతె, 4-40 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వతె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 సంగీతోత్సవము (మద్రాస్ నుండి 8తె), 9-15 సంగీత నాటక గీతాలు గీత గోవిందం, 9-30 సంగీతోత్సవము మద్రాసు నుండి 8తె), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాదు ఎతె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-00 క్రికెట్ వ్యాఖ్య, 11-40 ఉన్నతపాఠశాలలకు (హైదరాబాద్ నుండి 8తె), 12-10 లలిత సంగీతము, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళాసమాజం, 1-30 లలిత సంగీతము, 1-50 తె-వా, 2-00 క్రికెట్ వ్యాఖ్య, 2-50 విరామ సంగీతము, 3-5 క్రికెట్ వ్యాఖ్య, 4-40 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తాచిత్రాలసమీక్ష 7-40 సంగీతోత్సవం (మద్రాస్ నుండి 8తె), 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం, పి సూర్యారావు 9-30 పటేల్ స్మారకోపన్యాసాలు (ఢిల్లీ నుండి 8తె) 10-00 సంగీతోత్సవము (మద్రాస్ నుండి 8తె), 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే నువ్వసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చోహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్ఛను, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హోల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

ప్రత్యేక ఆటలు:

నేడు, రేపు, ఎళ్లుండి వరకు

ప్రతిరోజు సా॥ 2-30 గం॥

ఇలవేల్పు

(తెలుగు)

శ్రీ॥ నాగేశ్వరరావు. అంజలి, రేలంగి.

కమల్ - హైద్రాబాద్

ఫోన్: 5986.

నేటి రాత్రి

లైట్ అండ్ షేడ్స్ సమర్పించు.

సంజోగ్

సంగీతం:- మదన్ మోహన్.

జమ్‌ఖుద్ మహల్

(పర్‌కండిషన్‌డ్) హైద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30. గం.

భగవాన్‌దాస్ లక్ష్మీచంద్ విడుదల

12 వ సంయుక్త వారం!

హైదరాబాద్ మూవీస్ వారి

చిత్రకూటమి

దర్శకత్వం: సి.యస్.రావు

సాగర్- హైద్రాబాద్ చిత్రా- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30. ఆటలు: 6-00, 9-30

మరియు నాగేశ్వర్ - కొత్తగూడెం

—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ఛందా ఫిలిమ్స్ వారి

సుహాగ్ సిందూర్

దర్శకత్వం: కృష్ణన్ పంజు సంగీతం: చిత్రగుప్త లిరిక్స్: రాజేంద్రకృష్ణ

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥ 6-15, 9-30 గం॥

మరియు రీగల్ — బారంగాబాద్.

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నగర వార్తలు

ప్రదర్శనం సమీపంలో కార్ల పార్కింగ్

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం సందర్శనముగా మోటారు కార్ల పోకల సౌకర్యార్థం మోటారు కార్ల పార్కింగ్ నిమిత్తము, 1962 జనవరి 1 వ తేదీనుండి ఫిబ్రవరి 10 వ తేదీ వరకు దిగువ తెల్పిన ఏర్పాట్లు అమలు పరచబడతాయని, హైద్రాబాదు, సికింద్రాబాదుల పోలీసు కమీషనరు ప్రకటిస్తున్నారు. గాంధీభవనం ప్రక్కనున్న గేటునుండి ప్రదర్శనం మైదానమువరకు మోటారుకార్లను వెళ్ళనిస్తారు. ప్రదర్శనం ప్రక్క గేటువద్ద నున్న ఖాళీస్థలంలో కార్లనుపార్కింగ్ చేయాలి.

అజంతా, గోపామహాలు గేట్లు పాదచారుల కొరకు ఉద్దేశించబడినాయి. కాబట్టి మోటారులను ఆగేట్లనుండి వెళ్ళనివ్వరు. "స్త్రీల రోజు" మాత్రం సైకిల్ రిక్షాలను ప్రదర్శనం గేట్లవద్దకు వెళ్ళనిస్తారు.

ద్వాదశాంధ్రాభ్యుదయోత్సవ స్థానిక, సాహిత్య కార్యదర్శుల ఎన్నిక

విజ్ఞానకళాశాలలో ద్వాదశాంధ్రాభ్యుదయోత్సవముల నిర్వహణకయి స్థానిక కార్యదర్శిగా శ్రీ పి. వి. రంగారావు (నిజాం కళాశాల); సాహిత్య కార్యదర్శిగా శ్రీ సత్యనారాయణరెడ్డి (ఆర్ట్సు కళాశాల), ఏకగ్రీవముగా ఎన్నికయినారు.

అభ్యుదయోత్సవాల చరిత్రలో ఏకగ్రీవ ఎన్నికలు జరుగడము ఇదే తొలిసారి. డాక్టర్ బి. రామరాజు (ఆర్ట్సుకళాశాల) అధ్యక్షులుగాను, శ్రీ గోపాల కృష్ణమూర్తి (నిజాం కళాశాల) కోశాధ్యక్షులుగాను ఎన్నికయినారు. విశోధ కార్యదర్శినిగా కుమారి రాజ్యశ్రీ (రెడ్డి మహిళా కళాశాల), ప్రచార కార్యదర్శిగా శ్రీ ఆర్. జ్యోతిర్మయి (న్యూసైన్స్ కళాశాల), ఆర్థిక సంఘ సభ్యులుగా శ్రీ సత్యప్రసాద్ (సాంకేతిక కళాశాల), శ్రీ భూపతిరెడ్డి (ఇంజనీరింగ్ కళాశాల) ఎన్నికయినారు.

కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా శ్రీ లక్ష్మణరావు, శ్రీ వరదాచారి, వి. బి. ఎల్. కుమారి, కుమారి జయలక్ష్మి, వాసుదేవరావు, శర్మ ఎన్నికయినారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం.4412

హైద్రాబాదు, జనవరి 1

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్తి బియ్యం	49-00 51-50
గుజ్జలు	58-50 54-50
నెం. 19 నెంబర్లు	50-00 54-50
దొడ్డు బియ్యం	47-50 49-50
గర్కలు	48-00 50-00
నానకరాంలు	52-00 56-00
బంగారు తీగెలు	68-00 70-50
గొల్లెబియ్యం	48-00 45-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 69-0
కొత్తసాంబర్లు	57-00 64-50
పాతసాంబర్లు	88-00 89-00
కుసుమ బియ్యం	60-00 62-50
పచ్చకొన్నలు	82-00 84-50
చట్టి కొన్నలు	98-00 96-50
తెల్లకొన్నలు	97 00 42-50
వసువు	122-00 180-00
కందులు పెద్దవి	42-00 44-00
కందులు చిన్నవి	86-00 87-00
మినుములు	57-00 64-00
సెనగలు	48-00 52-50
పెసలు	37-00 42-00
ఉలవలు	25-00 29-00
తెల్లం	26-00 84-00
మిరపకాయలు	70-00 180-00
చింతపండు	70-00 180-00
ఉల్లిగడ్డ	18-00 17-00
యెల్లిగడ్డ	85-00 100-00
తెల్లనువ్వులు	110-00 188.25
ఆముదాలు	64-00 66.0
ధనియాలు	54 00 65-00
కుసుమలు	48-00 53-00
యిలాతిపల్కు పెద్దది	85-00 94-00
యిలాతిపల్కు నం॥ 18	71-00 78-00
బన్సి గోధుమలు	50-00 57-00
శర్బతి గోధుమలు	50-00 66 00
పత్తిగింజలు	81 50 85 50
కందిపప్పు పెద్దది	60-00 62-00
కందిపప్పు చిన్నది.	48-00 51.50
సెనగపప్పు	52-00 62.00
మినుపపప్పు	82.00 84.00
పెసరపప్పు	58-00 60-00
పల్కునూనె 10 కిలో	18-00 18-12
కల్లెపిండి	23-75 24-00
అనములు	36-00 42-00

హైద్రాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రచారోద్యమ సన్నాహాలు

డి. సి. సి. చే ఉపసంఘం ఏర్పాటు :

పర్గి అభ్యర్థిత్వంపై ఎ. ఐ. సి. సి. కి విజ్ఞప్తి

హైద్రాబాదు, జన 1

రానున్న ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థుల సంపూర్ణ విజయానికై ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని హృదయ పూర్వకంగా ప్రతి కార్యకర్త కార్యదక్షతతో నిర్వహించాలేగాని ఆయా అభ్యర్థులకు విడిచిపుచ్చికూర్చోవద్దని హైద్రాబాదు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. సత్యనారాయణరెడ్డి శాలూకా మండల కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు

డి. సి. సి సర్వసభ్య సమావేశం నిన్న ఉదయం జరిగింది. ఆయా నియోజకవర్గాలలో ఎన్నికల కార్యక్రమాన్ని ప్రచారాన్ని శాలూకా మండల కమిటీల ద్వారా జరుపడం మంచిది కాని కొందరు వ్యక్తుల సహాయంతోగాని కాంగ్రెసు సంస్థకు సంబంధించని వారి సహాయంతోగాని జరుపడం భావ్యంకాదనికూడా డి. సి. సి. అధ్యక్షుడు తమ ప్రసంగంలో సూచించారు.

పర్గి నియోజకవర్గానికి డి. సి. సి సిఫార్సుచేసిన అభ్యర్థినే నిర్ణయించాలని ఎ ఐ. సి. సి కి ఆయన విజ్ఞప్తి చేశారు. 1957 ఎన్నికలప్పుడు చేసిన పొరబాటునే తిరిగి చేయవద్దనికూడా ఆయన కోరారు.

నిర్ణయింపబడిన అభ్యర్థుల డిపాజిట్ మొత్తాలను డి సి. సి.కి అందజేయడమేకాక జిల్లా అంతటా సమర్థవంతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించడానికి పి. సి. సి. ఎన్నికల నిధి నుండి కూడా కొంత మొత్తం ఇవ్వాలిందిగా ఎ. పి. సి. సి.ని కోరుతూ హైద్రాబాదు డి. సి. సి. నిన్న తీర్మానించింది. ప్రచార కార్యాక్రమానికి అవసరమయ్యే సిబ్బందిని పరికరాల్ని సేకరించుకొని వినియోగించడానికి అనువుగా నిర్ణయింపబడిన ప్రతిఅభ్యర్థి డి.సి.సి కి వెయ్యి రూపాయలు చెల్లించాలని కోరుతూ డి సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ బి. రామారావు ప్రతిపాదించిన తీర్మానం కూడా ఆమోదించబడింది. ఈ తీర్మానాన్ని జిల్లా పరిషద్అధ్యక్షుడు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య (ఎం ఎల్.ఏ) బలపరిచారు

కాంగ్రెసు కార్యకర్తలంతా యిప్పటి నుండి ఎన్నికల రంగంలో నిమగ్నమై ఉంటారు కాబట్టి సభ్యత్వ ఉద్యమ గడువును మార్చి 31 వరకూ పొడిగించాల్సిందిగా కూడా ఎ. పి. సి సి.ని కోరుతూ మరో తీర్మానం చేయబడింది

కమ్యూనిస్టుపార్టీ దేశద్రోహ విధానాలతో విసిగి కాంగ్రెసులో చేరిన ఇబ్రాహింపట్నం శాలూకా కమ్యూనిస్టు పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ హనుమంతరెడ్డిని, మరి 18 మంది మాజీ కమ్యూనిస్టులను అభినందిస్తూ వారికి స్వాగతం చెబుతూ తీర్మానించబడింది కూడా.

హైద్రాబాదు జిల్లాలో ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించడానికి యీ దిగువ వారితో ఉపసంఘం నిర్మించబడింది:

శ్రీయుతులు కె. సత్యనారాయణ రెడ్డి (డి. సి. సి అధ్యక్షుడు), ఎన్. అనంతరెడ్డి (ఇబ్రాహింపట్నం సమితి అధ్యక్షుడు), పి.వి.పుల్లారెడ్డి (తూర్పు టి. పి. సి. అధ్యక్షుడు), వీరభద్రప్ప (విశాఖాపట్నం టి.సి.సి. అధ్యక్షుడు), ఎం. మాడిశ్యారావు (శాంపూరు సమితి అధ్యక్షుడు), కృష్ణారావు (యామ్‌జాల), కొండా గోపాలరెడ్డి (చేవెళ్ళ సమితి అధ్యక్షుడు), ఎస్. చెన్నారెడ్డి ఎం.పి, ఆర్. అనంతరెడ్డి (పర్గి టి.సి.సి. అధ్యక్షుడు), కె. పరమయ్య (రాజేంద్రనగర్ సమితి అధ్యక్షుడు), ఎం భోజరెడ్డి (జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు).

.....

సమితిపై జనరల్ ఫ్రాంకో విమర్శ

మాడ్రిడ్, జనవరి 1

ఐక్యరాజ్య సమితి రష్యా విధానాల నమలుపరచు సంస్థగా మారిందని స్పెయిన్ రాజ్యాధిపతి జనరల్ ఫ్రాంకో ఆరోపించాడు.

నూతన సంవత్సర సందేశాన్నిస్తూ జనరల్ ఫ్రాంకో పై ఆరోపణ చేశాడు.

——

భూమి తగాదాలో 6 గుడిసెల దగ్ధము

హైద్రాబాద్, జనవరి 1

లక్షెట్టిపేట శాలూకా ఘాడ్పూర్ గ్రామంలో ఈనెల 29 న 6 గుడిసెలు కాలిపోబడినవని ఒక భూమి తగాదా సందర్భముగా ఇది జరిగిందని తెలుస్తున్నది.

ఎగ్జిబిషన్లను తమాషాలుగా భావించరాదు

వాటిద్వారా ప్రశంసనీయ కృషి జరుగుతున్నదని శ్రీ అల్లూరి

ప్రసంగం

హైదరాబాదు, జనవరి 1

నేటి నాయంత్రము అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రారంభోత్సవము జరిపారు. పారిశ్రామిక ప్రదర్శన సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు స్వాగతము చెబుతూ గత 22 సంవత్సరాలక్రితము కొందరు ఉస్మానియా పట్టభద్రుల ఉత్సాహములో ప్రారంభమైన ప్రదర్శన యే విధముగా అభివృద్ధి గాంచిందో నేడు యెట్టి స్థితిలో నుండో వివరించారు.

ప్రతి సంవత్సరము జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 తేదీ వరకు నిర్వహింపబడునని ప్రదర్శనలో 1000 స్టాల్స్‌కు పైగా వుండి 80 నుండి 85 లక్షల వరకు వ్యాపారము జరుగుతుందని, ప్రదర్శనా సంఘము ప్రదర్శన నుండి పొందిన ఆదాయాన్ని విద్యాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుచున్నదని, ప్రదర్శన వివిధ వస్తువుల ప్రచారానికి మిక్కిలి ప్రయోజనకారిగా ఋజువయిందని ప్రతి సంవత్సరము వలె యీ సంవత్సరం గూడ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్టాల్స్‌ను నెలకొల్పుచున్నవని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సంబంధించిన స్టాలు యీ సంవత్సరం నూతనముగా నెలకొల్పబడుచున్నదని ఆయన వెల్లడించారు. ప్రదర్శనా సంఘంబహుమతుల నిస్తూనూతన వస్తువులసృష్టినిప్రోత్సాహిస్తున్నదని కూడ ఆయనచెప్పారు.

దేశం నలుమూలల నుండి పలువురి నాకర్షిస్తున్న ఈ పారిశ్రామిక ప్రదర్శన బహుళార్థ సాధకమని రాష్ట్ర, ప్రాంతీయ స్థాయి నుండి యిపుడు దేశస్థాయి నందుకొన్నదని, దేశమందలి అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధుత్వ, ప్రయివేటు సంస్థలు యిందు పాల్గొనుచున్నవని శ్రీ అల్లూరి తెలిపారు.

ప్రదర్శనలోని వివిధ విభాగాలను వివరిస్తూ ప్రదర్శనను తిలకించుటకు వచ్చువారి రిక్రియేషన్ అవసరాలను తీర్చుటకు గూడ తగుచర్యలు తీసుకోవడం అవసరమేనని ప్రజలకు దేశాభివృద్ధిని యితర విషయాలను తెలియజేయుటకు యేర్పాటు చేయబడిన యీ ప్రదర్శనల మధ్యగల ఎంటర్‌టైన్‌మెంటు విభాగాని కే ప్రాధాన్యం యిచ్చి ఈ ప్రదర్శనలను తమాషాలుగా భావించరాదని, ఆ తమాషాల ద్వారా నిర్వాహకులు యెంతో ఉపయోగమైన పనిచేయుచున్నారని శ్రీ అల్లూరి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనకబడియున్నదని యీమధ్యవరకు అనుకుంటూనే వున్నాం. కేంద్రప్రభుత్వం సింథెటిక్ డ్రగ్‌ఫ్యాక్టరీని, భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని నెలకొల్పుటకు అంగీకరించినందుకు చాలాసంతోషం కలిగింది. రాష్ట్రంలో యితర పరిశ్రమలెన్నో నెలకొల్పబడి పారిశ్రామికంగా ముందడుగు వేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. రాష్ట్రంలోని ఈ ప్రయత్నాలకు కేంద్రం చేయూతనిస్తూ పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేయాలని శ్రీ అల్లూరి ఆకాంక్షించారు.

ఇంకా తేల్చబడని రాష్ట్ర కాంగ్రెసు అభ్యర్థులు

పాట్నా మహాసభల సందర్భంగా ఎ.ఐ.సి.సి. సమావేశంలో నిర్ణయమయ్యే సూచన

హైద్రాబాద్, జనవరి 1

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం గత రాత్రి యిక్కడ సమావేశమై రాష్ట్రంలో ఎన్నికల పరిస్థితిని సమీక్షించింది.

ప్రతిజిల్లాలోను ప్రతిపక్షాలబలాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెసుపరిస్థితి పరిశీలనకు వచ్చిందని కాంగ్రెసుఅభ్యర్థులకు యీదృష్ట్యా వారికి అవసరమయ్యే సహాయసహకారాల్నిగురించి కూడా సమీక్షించానుని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి పత్రికల వారికి తెలిపారు. ఆయా అభ్యర్థులకు అవసరమయ్యే ఆర్థిక సహాయం విషయము కూడా చర్చకు వచ్చి స్థానికంగానే అవసరమైన నిధులు సేకరించబడాలని సూచించబడిందన్నారు.

తిరిగి ప్రదేశ్ కార్యవర్గము జనవరి 27 న సమావేశ మౌతుంది.

ఇంకా అభ్యర్థులను తేల్చకుండా ఉన్న ఆరు లోకసభ, 70 అసెంబ్లీ స్థానాల విషయం పాట్నా కాంగ్రెస్ మహాసభల సందర్భంగా జరిగే ఎ. ఐ. సి.సి. సమావేశంలో తేల్చబడగలదని తెలుస్తున్నది. కేంద్రార్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయితోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి జనవరి 8 న పాట్నా వెళ్తారు. శ్రీ మురార్జీదేశాయి రెండు దినాల పర్యటనపై నేడిక్కడికి వచ్చారు. నేటి రాత్రే పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పాట్నాకు వెళ్లారు. హైద్రాబాద్ నుండి పలువురు కాంగ్రెసుప్రముఖులు పాట్నా సభలకై రేపు బయలుదేరుతున్నట్లు తెలుస్తున్నది.

లెబనాన్‌లో అరాచక చర్యల నిరోధం

తిరిగి సాగిన విప్లవప్రయత్నాలు మొగ్గలోనే త్రుంచివేత

బీరుట్, జన 1

లెబనాన్ రాజధానీనగరం బీరుట్‌లో దక్షిణ పక్ష శక్తులు బయలుదేరతీసిన అరాచక చర్యల్ని మొగ్గలోనే త్రుంచివేయటం జరిగిందని లెబనాన్ సైనికశాఖ నిన్న ప్రకటించింది. జాతీయ సోషలిస్టు పార్టీ సభ్యులు ప్లాను ప్రకారం చేయ సంకల్పించిన యీ ప్రయత్నం ద్వారా లెబనాన్‌ను 5సభ్యదేశాలుగలవిస్తృత సిరియాఅంతర్భాగంగాచేయడానికి యిక్కడదక్షిణ పక్షం ఆమోదించిందని సైనికదళాలు చేసిన ప్రకటనలో పేర్కొనబడినది.

బీరుట్ రేడియో చేసిన ప్రసారములో యీ ఉద్యమకారులు యిద్దరు జూనియర్ సైనికాధికారుల ఆధ్వర్యాన యీ కార్యక్రమం నిర్వహించుటకు పూనుకొన్నారని ఆ అధికారులు గుర్తించబడలేదని యత్నానికి సంబంధించిన యితర వివరాలు వెంటనే ప్రకటించబడలేదని తెలుపబడినది. ఈ ఉద్యమానికి చెందినవార్త అందగానే తగుచర్యలు తీసుకొని పరిస్థితులు అదుపులోకి తీసుకురావటం జరిగిందని సైనిక కార్యాలయం వెల్లడించింది. 1958 లో సాయుధ విప్లవం జరిగిన తర్వాత ఫౌద్ సాహెబ్ లెబనాన్ ప్రభుత్వ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించాడు. లెబనాన్ అధ్యక్షులు ఫౌద్ సాహెబ్ యిప్పుడు సైనికశాఖ తీసుకొన్న చర్యలవల్ల తమ సంతృప్తిని ప్రకటించారు.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ)

మేనేజ్‌మెంటు వారు

బ్యాంక్ యొక్క కార్యాలయమును

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన ఆవరణలో

(ఎగ్జిబిషన్ కార్యాలయపు భవనములో)

తెరుచుచున్నానని తెలియపరుచుటకు సంతసించుచున్నాము.

కార్యాలయము పనిచేయు వేళలు

ఉ॥ 10-30 గం॥ నుండి మ॥ 12-00 గం॥ వరకు

మరియు

సా॥ 4-30 గం॥ నుండి రాత్రి 9-30 గం॥ వరకు

మరియు అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారములు నిర్వహింపబడును.

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదా?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

డబ్బుతో కూడ ప్రీమియం నోటీసు జతపరచండి. ఆనోటీసు మీ వద్ద లేకపోతే క్రింది వివరాలు తెలుపుతూ సరైన కార్యాలయములో ప్రీమియం చెల్లించండి :

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విధము (మాసవారీ, త్రైమాసికము, అర్ధ సం. రం., వార్షిక)
- యూనిటు పేరు (ఇంకను పాత యూనిట్లే మీ పట్టా వ్యవహారాలు దాచుతున్నట్లో)

ప్రీమియం వసూలు చేయుటకు కార్యాలయపు ఏజంటులెవరినీ అనుమతించరాదని బ్యాంకు ద్వారా చెల్లించదగిన పై సూచించిన వివరాలిచ్చి బ్యాంకునకు తెలుపవలయును. అందువల్ల ఆ బ్యాంకు సరైన కార్యాలయమునకు సమాచారమును పంపుట సులభమగును.

ప్రీమియం నోటీసు మీకు అందక పోతే బాధపడకండి మీరు అగవద్దు.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత భీమా — మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ

ASP/LIC/AS-14D TEL

ప్రకటన

హైదరాబాద్ యునైటెడ్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్ వాటాదార్లు మరియు హిందుస్థాన్ అయిడియల్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్ వాటాదార్ల మధ్య జరిగిన ఒప్పందము ప్రకారము న్నూ, మరియు హైదరాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి 10-11-1961 తేదీ గల ఆర్డరుప్రకారమున్నూ, ది హైదరాబాద్ యునైటెడ్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్ సంస్థ హిందుస్థాన్ అయిడియల్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్‌తో 31-12-1961 తేదీ నుండి కలిసిపోయినది.

హైదరాబాద్ యునైటెడ్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్ యొక్క అందరు వాటాదార్లు, పాలసీదార్లు, ప్రతినిధులు మరియు ప్రతి ఇతరసంస్థ వారున్నూ హైదరాబాద్ యునైటెడ్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్‌కు సంబంధించిన అన్ని వ్యవహారములు ఇకముందు హైదరాబాద్ యందు గల హిందుస్థాన్ అయిడియల్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయము (హెడ్ ఆఫీసు) తో సంప్రదించవలసినదని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

ది హిందుస్థాన్ అయిడియల్ ఇన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్

(భారతదేశములో 1935 సం॥ లో ఇన్‌కార్పొరేటైనది.)

రిజిస్టర్డ్ కార్యాలయము (హెడ్ ఆఫీసు)

ఆంధ్రబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, పి. బి. నెం. 144, హైదరాబాద్.

జనరల్ మేనేజరు: మిస్టర్ యస్. రామాచార్

నేటి రాత్రి నేటి రాత్రి

అడుగడుగునా ఆనందాశ్చర్యాలతో ముంచితేల్చే "అన్నపూర్ణా" వారి అసమాన చిత్రం.

తొలిసారిగా శ్రీ నాగేశ్వరరావు ద్విపాత్రాభినయంచేసి లక్షలాది ప్రజలచే ప్రశంసింపబడుచున్న చిత్రం.

అన్నపూర్ణా వారి:

ఇద్దరు మిత్రులు (తెలుగు)



కా: నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, వర్మనాథం, రాజసులోచన. ఇ. వి. సరోజ, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, శారద.

దీపక్ మహల్ - హైద్రాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30 గం॥

మరియు శ్రీ నివాస్ - వరంగల్.

—నవయుగ రిలీజ్.

ప్రకటన

ఇందుమూలమున తెలియజేయునదేమన.

హైదరాబాద్ నుండి వరంగల్ కు పోవు ఎక్స్ ప్రెస్ కు నేను తి. 31-12-61 ఆదివారం ఉ. గం. 8 లకు ప్రయాణించుటకు హైదరాబాద్ సిటీ బస్సు డిపోకు వెళ్ళితిని నా వద్దనున్న చేతపట్టుకునే హోల్ డాల్ బ్యాగ్ బస్సు నిలబడే అరుగుపైన పెట్టితిని మరచి పోయినాను. అందులో ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము ముల్కనూరుకు సంబంధించిన పైకము నా స్వంత డైరీ, కొన్ని బట్టలు కలవు ఇట్టి నా (బ్యాగ్) తెచ్చి ఈ దిగువ అడ్రసుకు అప్పగించిన వారికి రు. 50-00 బహుమతి ఇవ్వబడును.

అడ్రసు:
ఉన్ని పారిశ్రామిక కేంద్ర సహకార సంఘము
హైదరాబాద్, (ప్రభాత్ టాకీస్ ఎదురుగా) 3-4-248 కాచిగూడ
ఇట్లు
వి. వెంకటయ్య
ముల్కనూర్.

బొంబాయిలో కొత్త ఔషధాల సంస్థ

అమెరికా కంపెనీ సహకారంతో

బొంబాయి, జనవరి 1

హిందూస్థాన్ యాంటిబయాటిక్ ప్లాంట్ సంస్థ 1960 నూన్సి చివరి భాగములో బొంబాయిలో ప్రారంభించనున్న క్రిమిసంహారక ఔషధాలను తయారుచేసేసంస్థ స్థాపనలో అమెరికన్ సంస్థ అయిన మెర్క్ అండ్ కంపెనీ ఇన్ కార్పొరేటెడ్ వారు సహకరించనున్నారు. మెర్క్ కంపెనికి చెందిన 40 మంది అమెరికన్ సాంకేతిక నిపుణులు ఈ బొంబాయి ఔషధ కర్మాగారములో పనిచేసే నిమిత్తము భారతీయ నిపుణులకు శిక్షణ ఇస్తున్నారు.

ఔషధాలను తయారుచేసే సంస్థ ఇటువంటి కర్మాగారాన్నే కాకా ఆర్గనైజేషన్ సహకారంతో ఢిల్లీలో కూడా స్థాపించాలని అనుకుంటున్నది. అనూహనసంస్థ పేరు మెర్క్, షార్ప్ అండ్ డోమ్.

బొంబాయి కర్మాగార ప్రారంభోత్సవానికి 1962లో కోబెల్ బహుమానము తీసుకున్న డాక్టర్ సెల్మన్ ఎ. వాక్స్‌మెన్ మెర్క్ ఇంటర్నేషనల్ పనుపున హాజరవుతారు. ఈయన స్ట్రెప్టోమైసిన్‌ను కనుగొన్నారు.

5-1-62 (శుక్రవారం) మ్యాటినీతో ప్రారంభం

ఒళ్లుగగుర్పొడిచే నృత్యాలతో మనసును మైమరపించే పాటలతో వినోదం కల్పించే వినూత్న జానపద గాథ.

తా॥ యన్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజనాల, ఋష్యేంద్రమణి.

లిరిక్స్: శ్రీ సి. నారాయణరెడ్డి

ఒకే పర్యాయము:

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

రెండు థియేటర్లలోను శుక్రవారము 3 ఆటలు:
శని, ఆదివారములలో 4 ఆటలు:

మరియు రామా వరంగల్ — శ్రీ ప్రభాత్ నిజామాబాద్

—విజయ రిలీజ్.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 137 పేజీలు) } రూ. 8 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 8 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు - నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

ఐక్యతకోసం విభిన్నతల నిర్మూలన అవసరం

భారతదేశ విశిష్టతను వివరిస్తూ శ్రీ మురార్జీ దేశాయి ఉద్బోధ

హైదరాబాదు, జనవరి 1

"స్వాతంత్ర్య సముపార్జన ఫలితముగా భారతీయులకు పటిష్ఠమైన సమైక్య భారతదేశ నిర్మాణానికి అవకాశము లభించింది సాంస్కృతిక సంప్రదాయము చారిత్రక నేపథ్యములో యీసమైక్యతా సాధనకు దేశములోని భిన్నత్వాలను నిర్మూలించ నవసరం లేదు విభిన్నతలనే సమైక్యతా స్వరూపముగా మలచవచ్చు" అని కేంద్రాధికారి శ్రీ మురార్జీ దేశాయి యీ ఉదయము ఇక్కడ ప్రబోధించారు.

హైదరాబాదులో కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించే నిమిత్తము శ్రీ మురార్జీ దేశాయి యీ ఉదయం పైగేటు విమానములో నగరానికి వచ్చారు ఆయన ఆరు7.30కు దేవలసి ఉండగా ఆయన ప్రయాణం చేస్తున్న విమానము ఉదయం 6-30కే బేగంపేట విమానాశ్రయము చేరింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీనివాసు దేవరావులు స్వాగతమిచ్చారు.

నగరంలో గుజరాతీ ప్రగతి సమాజము వారు నిర్వహిస్తున్న లాల్ జీ మేఘజీ హైస్కూలు నూతన భవనాలకు శ్రీ మురార్జీ యీ ఉదయము ప్రారంభోత్సవము జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భముగా ప్రసంగిస్తూ శ్రీ మురార్జీ భారతీయులు భిన్న భాషలు మాట్లాడేవారు భిన్న మత విశ్వాసాలు కలిగిన వారైనప్పటికీ భారతదేశం సమైక్యంగా పటిష్ఠముగా ఉండగలదన్నారు.

ఈయుగంలోతప్ప మునుపెన్నడూ భారతదేశం రాజకీయంగా ఏకత్వాన్ని ప్రదర్శించి ఉండలేదనీ దేశములో ఎందరో చిన్న చిన్న స్వతంత్ర పాలకులుండేవారనీ ప్రస్తావించి శ్రీ మురార్జీ దేశాయి దేశస్థుల్లో స్వాతంత్ర్య ప్రబోధాన్ని చైతన్యాన్నీ సాధించిన మహోన్నత వ్యక్తి మహాత్మాగాంధీ అనీ ఆ పిమ్మట దేశంలోని స్వతంత్ర పాలకులందరినీ రద్దుపరచి దేశాన్ని ఒకే యూనిట్‌గా ఐక్యపరచిన మరోమహా వ్యక్తి సర్దార్ పటేల్ అనీ సంస్మరించారు. రాజకీయ భిన్నత్వం ఉన్నప్పటికీ మునుపు దేశం అంతా సాంస్కృతికంగా ఒక్కటిగానే ఉన్నదనీ ఇది మన దేశపు భిన్నత్వములోని ఏకత్వానికి నిదర్శనమనీ శ్రీ మురార్జీ అన్నారు. అయితే అనైక్యత యీ స్థితిలో భారతదేశానికి నరనరాల పట్టిన రోగమైపోయిందనీ ఇది తొలగించడానికి కొన్నిసంవత్సరాలయినా పడుతుందనీ ఆయన అన్నారు. అక్కడక్కడ అరాచకశక్తులు తలయెత్తినప్పటికీ అప్పుడప్పుడు పొరబాట్లు జరిగినప్పటికీ భారతదేశము గమ్యం వైపు పురోగమిస్తున్నదన్నారు. భవిష్యత్తు ఉజ్జ్వలముగా ఉండటము నిస్సందేహమన్నారు. దేశస్థులంతా ముందు తాము భారతీయులమనీ ఆ పిమ్మట ఆంధ్రులమనీ, గుజరాతీయులమనీ భావించాలని పేర్కొంటూ శ్రీ మురార్జీ భాషా రాష్ట్రాలు దేశానికి ప్రయోజనకరముగా ఉండాలి గాని ఐక్యతకు భంగము కారాదన్నారు. దేశములో ఏకభాషా రాష్ట్రమని చెప్పదగినదేది లేదన్నారు. అన్ని రాష్ట్రాలలోనూ భిన్న భాషలు మాట్లాడేవారున్నారు. ఇది మంచి సూచన. అందువల్లనే భారతీయ భావ సమైక్యతా సాధన వీలవుతున్నది. కాబట్టి ఒక భాష మాట్లాడేవారు మరోభాష వారిపట్ల సహనము వహించాలని ప్రబోధించరాదు. ఈ సహన భావమువల్ల ఒకభాష పెచ్చు మరోభాష లొచ్చు అనే అర్థము ఉత్పన్నం కావచ్చు కాగా అన్నిభాషల వారికీ సమానతను ప్రబోధించాలి అని శ్రీ మురార్జీ అన్నారు. గుజరాతీలు స్థానిక ప్రజలతో పాలు-నీళ్ళవలె కలిసిపోయి స్థానిక భాషను నేర్వాలని కూడా శ్రీ మురార్జీ కోరారు.

దేశఐక్యతకు మూలమైన హిందీని ప్రతివారు నేర్వాలనీ మరేభాషగాని రాష్ట్రభాష స్థాయిని పొందజాలదనీ ఇంగ్లీషు అసలే ఆ స్థాయికి అర్హమనీ శ్రీ మురార్జీ అన్నారు. హిందీని రాష్ట్రభాషగా ఎల్లరూ నేర్వడానికై ప్రేమపూర్వకముగా ప్రచారం సాగాలని కూడా ఆయన కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తన ప్రసంగములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషావాద మైనార్టీలపట్ల సాధ్యమైనంతగా ఉదారముగా ఉంటున్నదన్నారు.

పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు హిందీలో ప్రసంగిస్తూ స్థానికుల్లో కలిసిపోయి పనిచేస్తున్న గుజరాతీయులను ప్రశంసించారు. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కేంద్రార్థికమంత్రి సమక్షములో ప్రారంభమైన నూతన సంవత్సరము రాష్ట్రానికి లాభప్రదము కావాలని ఆశించారు.

గుజరాతీ ప్రగతి సమాజము అధ్యక్షుడు శ్రీ సి. సి. దంగోరియా స్వాగతముచెప్పారు. కార్యదర్శి శ్రీ టి. ఎన్. కపాడియా ధన్యవాదాలర్పించారు.

నేటి మధ్యాహ్నము సుల్తాన్ బజారులోని తమ గృహములో డాక్టరు బి. కె. పాయర్ దంపతులు శ్రీ మురార్జీ గౌరవార్థము విందుచేశారు.

.....

దేశైక్యతకు సమన్వయ శక్తిగల సంస్థ

కాంగ్రెసు తిరిగి గెలవవలసిన ఆవశ్యకతపై శ్రీ నెహ్రూ వివరణ

గౌహతి, జన 1

దేశంలో ఐకమత్యాన్ని సాధించగల సమన్వయశక్తిగల సంస్థ కావున కాంగ్రెసును రాబోయేజనరల్ ఎన్నికలలో మళ్ళీ అధికారంలోకి తేవాలని నిన్నరాత్రి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

టౌన్ క్లబ్ మైదానంలోఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన తాను వ్యక్తిగతంగా అభ్యర్థులు గెలువాలని లేదనీ మొత్తంగా కాంగ్రెసుసంస్థ విజయాన్ని కాంక్షిస్తున్నాననీ ప్రయోజనాల్ని తీర్చగలసంస్థ కాంగ్రెసు ఒక్కటేననీ వ్యక్తపరిచారు.

కాంగ్రెసు అధికారమునకు వచ్చిన తరువాత యీ పథ్నాలుగు సంవత్సరాల్లో కొన్ని పొరబాట్లు ఎక్కడైనా చేసి ఉండవచ్చుననీ అయినప్పటికీ భారతప్రభుత్వపు దేశీయాంగవిధానం విదేశాంగ విధానం కూడా సరైన ప్రాతిపదిక కలిగే ఉన్నాయనీ ఆయన చెప్పారు.

గత రెండు ప్రణాళికలవల్ల దేశం ఎంతో లాభపడినదని గడచిన 15సంవత్సరములలో ఆయుః ప్రమాణము 33 సం॥ నుండి 48 సం॥లకు పెరిగిందనీ ప్రధాని ప్రస్తావించారు. దేశములోని కొన్ని రోగాలు పూర్తిగా నిర్మూలించబడుటకు ప్రజలు బలవర్ధకమైన ఆహారమును తీసుకోగలుగుటకూడా కారణమన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ తన ఉపన్యాసములో ఎక్కువభాగం అస్సాం, దాని ప్రజల గూర్చి మాట్లాడారు.

అస్సాము ముఖ్యమైన సరిహద్దు రాష్ట్రమనీ, ప్రభుత్వము దాని అభివృద్ధికి ఎక్కువశ్రద్ధ తీసికొన్నదనీ, ఇంకా ముందుకూడా తీసుకొంటుందనీ, ఆ రాష్ట్రప్రజలపై కూడా దాని అభివృద్ధికై గట్టిబాధ్యతలుగలవని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశ ప్రజలు ఆత్మవిశ్వాసముతో కష్టపడి పనిచేయనిచో, ఏ దేశము కూడా అన్యదేశ సహాయముతో అభివృద్ధి పొందజాలదని ప్రధాని శ్రీ నెహ్రూ పక్కాణించారు.

.....

ఐవరీకోస్టు నుండి వెలువడే గ్రంథాలు

న్యూఢిల్లీ, జనవరి 1

ఐవరీకోస్టు రిపబ్లిక్ నుండి వెలువడే గ్రంథాలకు కాపీరైటు చట్టం 1957ని భారత ప్రభుత్వం విస్తృతం చేసినదని యీవాళ వెలువడిన భారత ప్రభుత్వ అసాధారణ గెజెటులో ప్రకటించబడింది.

బెర్నె ఒప్పందంలో ఐవరీకోస్టు రిపబ్లిక్ చేరడంతో కాపీరైటుచట్టాన్ని ఆ దేశానికి విస్తరింప చేశారు.

— —

ప్రైవేటు అభ్యర్థులకు ఉస్మానియా సూచన

హైద్రాబాదు, జనవరి 1

ఉపాధ్యాయ వృత్తిలోవుండి బి.ఏ. మొదటిభాగం(మూడేండ్లడిగ్రీకోర్సు) లేక యం.ఏ. ప్రీవియస్, పరీక్షలందు కృతార్థులైన అభ్యర్థులు ఉపాధ్యాయ వృత్తిని వదిలివేసినట్లయితే వారు మూడేండ్లడిగ్రీకోర్సుకు చెందిన బి.ఏ. రెండవభాగం ఎం.ఏ. ఆఖరు సంవత్సరానికిచెందిన పరీక్షలకు ప్రయివేటుగా హాజరుకావటానికి వీలులేదని ఉస్మానియా యూనివర్సిటీ నిశ్చయించిందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటన చేశారు.

లేఖావళి

ప్రభుత్వోద్యోగుల జీత భత్యములు

ఆర్యా!

ఈమధ్య ఆంధ్ర గవర్నమెంటు వారు ప్రభుత్వోద్యోగుల జీతములో కరువుభత్యములను విలీనంగావించుచు ప్రవేశపెట్టిన పథకముపై రాష్ట్రఎన్. జి. ఓ. సంఘము, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము; సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘము మరియు నాల్గవతరగతి ఉద్యోగుల సంఘము తమ నిరాశా నిస్పృహాలను ప్రకటించుట నర్హులకు విదితమే.

ఈ పథకము రూపొందించుటలో ప్రభుత్వము ఉద్యోగసంఘ ప్రతినిధులు సూచించిన విషయములు నిర్లక్ష్యము చేసి తనకుతాచై నిర్ణయములు ఒసికొనుటచే ఎందరో ఎంతగానో ఆసిచిన వారలందరకు ఆశాభంగమైనది.

ఉద్యోగ సంఘ ప్రతినిధులు ప్రకటించినట్లుగా అంకెల గారడీతో ప్రభుత్వము ఈ పథకమును పొందుపరచి చూచువారలను "ఆంధ్రప్రదేశ ప్రభుత్వము తన ఉద్యోగుల ఎడలఎంతఉదారత కనపరచుచున్నది" అని అనుకొనునట్లుచేసినది. దానికనుగుణముగా ప్రభుత్వము యొక్క ప్రకటనలు పత్రికా శీర్షికలతో ప్రకటింపబడి సామాన్యులందరకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులయిన సుమారు 8,75,000 మంది ఈపథకము వలన లాభముపొందుచున్నారనుభ్రమ కలుగునట్లు చేసినవి. దానివల్ల నిజముగా ఎందరికి ఫలితము కలిగినదో సర్వీసులో వుండినవారికే తెలియుటకు ఆస్కారముఉన్నదిగాని బయటివారికి తెలియదు. దానికి కారణము ముందు చెప్పినట్లుగా అంకెల గారడియే.

ఈ పథకమును రూపొందించుటలో ప్రభుత్వము యిప్పటికేర్వీసులోవున్న వారి విషయము నిస్సంశయముగా, నిర్లక్ష్యముచేసినది. మూలవేతనముతో కరువు భత్యమును పూర్తిగా కొన్ని స్కేల్సులోను, దానిలో కొంత భాగమును మాత్రమే కొన్ని స్కేల్సులోను కలిపిఅందరుఉద్యోగులస్కేల్సును నిర్ణయింపబడినవి. ఈస్కేల్సు నిర్ణయించుటలో కూడ ఒక విధానము పాటింపబడలేదు. అది అటుండగా సర్వీసులో వున్నవారి జీతములను స్థిరపరచుటలో "ఒక సూత్రము" పాటింప బడవలసియున్నది. ఆ సూత్రము ప్రకారము ఎవరికిని ఒకటిరెండు రూపాయలకన్న అదనము రానేరదు. ఈపథకము వలన సుమారు పద సంవత్సరముల నుండి సర్వీసులో వున్నవారికి అదనముగా ఒక రూపాయి మాత్రము లభించును. సుమారు 7 సంవత్సరముల సర్వీసు వున్నవారికి కూడా ఒకరూపాయి మాత్రమే అదనముగా లాభించును. పైగా ఈపథకము, ఈ పైతరగతుల వారికి ఇరువురికున్న జీతములో తేడా లేకుండా చేయుచున్నది. అదిగాక మూడు సంవత్సరముల నుండి సర్వీసులో వున్న లోయరు డివిజను గుమాస్తాకున్ను నేడు జేరిన గుమాస్తాకున్ను ఈపథకము జీతములో ఏమీ మార్పులేకుండా చేయుచున్నది. ఇట్టి విపరీత ధోరణులతో రూపొందిన ఈ పథకము సర్వీసులో ఉన్నవారికే సహాయము చేయకపోగా నిన్నను మొన్నను చేరిన వారు వెక్కిరించునట్లు చేసినది-

స్కేల్సు రివైజు చేయుటలో కూడ ముందుచెప్పినట్లుగా ఒక నిర్దిష్ట విధానము పాటింపబడలేదు. ఈ ఉదాహరణకు సూపర్ వైజరు స్కేలు సంగతి వివరిస్తాను.

ఇదివరలో అవిభక్త మద్రాసు రాష్ట్రములో సూపరువైజరునకు రు. 100 లు అప్పరు డివిజను గుమాస్తాకు రు. 80లు జీతముఉండెడిది. ఈ స్కేల్సు 1958 నవంబరులో సవరింపబడి వరుసగా రూ. 120, 9 లుగా నిర్ణయించబడినవి. అక్టోబరు 1961, 14వ తేదిన ప్రభుత్వ ప్రకటన ప్రకారము మరల ఈస్కేల్సు వరుసగా రు. 150లు, 125లుగా పత్రికలో ప్రకటింపబడినవి. కాని 1961 నవంబరు 15 వ తేదిన గవర్నమెంటువారు జారీ చేసిన ఆర్డరులో ఈస్కేల్సు వరుసగా రు. 180 లు 125/లుగా నిర్ణయింపబడినవి. మొదటి నుండి అప్పరు డివిజను గుమాస్తాస్కేలున్నూ సూపర్ వైజరు స్కేలున్ను ఒక విధమైన అన్యోన్య సంబంధముతో సవరించుచు చివరకు సూపర్ వైజర్ స్కేలును అప్పరుడివిజను గుమాస్తా స్కేలుతో సంబంధము లేకుండునట్లు పెంచివేయుటలో ప్రభుత్వ ఉద్దేశ్యము దురూహ్యము ఇదివరకు రు 125లు కల్గిన ఈ స్కేలును ప్రభుత్వమీనాడు రు. 180లుగా నిర్ధారణ చేయుటలో ఏనిర్దిష్టమైన విధానమవలంబించబడి నది? మూలజీతములోకరువుభత్యమును పూర్తిగాకల్పినను రు. 158లు మించి రాదే! అట్టియెడ ప్రభుత్వము ఏఆధారముతో సూపరువైజరులకు 180 లు స్కేలు రూపొందించినదో ఆ యాధారముతోనే మిగతఉద్యోగస్తులస్కేల్సు రూపొందించి ప్రభుత్వోద్యోగుల అగచాట్లను తొలగించివారి అనురాగము నకు పాత్రముకారాదా? అక్టోబరు 14వ తేదిన ప్రకటింపబడిన సూపరువైజరుస్కేలుకు నవంబరు 16 న ప్రకటించబడిన స్కేలుకు సుమారు రు. 30లు తేడావున్నది. ఈ స్కేలును రు. 180లు చేయుటలో తెరవెనుక భాగవతము చాల జరిగినదని వినికిడి. సూపర్వయిజర్ స్కేలును అంతఉదారముగా సవరించినందుకు కృతజ్ఞత తెల్పుచూ మిగిలిన ఉద్యోగుల స్కేల్సునుకూడ అంత ఉదారముగా సవరించుమని ప్రభుత్వమును కోరుచున్నాను.

ఇట్లు
"ఒక ప్రభుత్వోద్యోగి"

16 గురు కాంగ్రెస్ వాదుల రాజీనామా

నాగపూర్, జనవరి 1

వచ్చేజనరల్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల సెలక్షన్ చేయడంలో మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బంద్రాజిల్లాలో కాంగ్రెస్ వాదులకు అన్యాయం చేసిందని ఈ జిల్లాలోని 16 గురు ప్రముఖ కాంగ్రెస్ వాదులు సంస్థ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

— —

శ్రీ రంగాపూర్‌లో గ్రామసహాయకుల శిక్షణ శిబిరం

కొందుర్గు, జనవరి 1

కొందుర్గు పంచాయతి సమితి ఆధ్వర్యమున గత మాసం 21 నుండి 8 రోజులపాటు శ్రీ రంగాపూర్‌లో గ్రామసహాయకుల శిక్షణశిబిరం నిర్వహింపబడినది. శిబిరానికి సమితి అధ్యక్షులు శ్రీ దామోదర్ రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. దాదాపు 50మంది యీ శిబిరంలో శిక్షణపొందారు. వ్యవసాయ ప్రదర్శన, చర్చల్లో పాల్గొన్న గ్రామప్రజలకు బి. డి. ఓ. బ్లాకు అధికారులు సహాయపడివారు. వ్యవసాయము, సహకారము, ఆరోగ్యము తదితర అంశాలపై ఉపన్యాసము లీయబడినవి. ఫిల్ముకూడ ప్రదర్శించబడినది. శిబిరములో శిక్షణపొందిన వారు శ్రమదానంతో ఒక చిన్న రోడ్డును కూడ నిర్మించారు.

— —

ఉపాధ్యాయసంఘ వర్గిశాఖ సమావేశం

వర్గి, జనవరి 1

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ వర్గిశాఖ సర్వసభ్య సమావేశం డిసెంబర్ 30 న వర్గి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన జరిగింది. కేంద్ర సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం యీ సమావేశంలో ప్రసంగిస్తూ ఉపాధ్యాయసంఘం సాధించిన విజయాలను వివరించారు. ఈ మధ్య ప్రభుత్వం జారీచేసిన జి. ఓ. క్రింద నూతనస్కేళ్ళను అంగీకరించకుండుటలో అందరూ సమైక్యంగా నుండాలని ఆయన కోరారు. ఇదేసందర్భమున యేర్పాటుచేయబడిన అడ్‌హాక్ కమిటీ అధ్యక్షునకు శ్రీ ఆర్. నరహరిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

తెలుగులో ఉత్తమగ్రంథాలకు బహుమతులు

ఎంట్రీల సంపుటకు 1962 డిసెంబర్ 31వరకు గడువు

హైదరాబాద్, జనవరి 1

తెలుగులో ఉత్తమ గ్రంథాలకు బహుమతులిచ్చు పథకంక్రింద ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడెమి 1961-62 సంవత్సరములో రు. 2 వేల విలువగల రెండు బహుమానాల నిచ్చుటకు సంకల్పించిందని సాహిత్యఅకాడమి కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు ఒక పత్రికాప్రకటనలో వెల్లడించారు.

"తిరుపతి వెంకటకవుల రచనలన్నిటిపై విమర్శనాత్మక పరిశీలన, "కీ. శే. కట్టమంచి రామలింగారెడ్డి జీవితచరిత్ర" అనునంశాలపై వ్రాయబడిన రెండు గ్రంథాలకు పై రెండు బహుమానాలీయబడును. శ్రీ రామలింగారెడ్డి జీవితచరిత్రలో వక్తగా, పార్లమెంటేరియన్‌గా, విద్యావేత్తగా, సాహిత్యవేత్తగా ఆయనవ్యక్తిత్వాన్ని గూర్చి ముఖ్యంగా వ్రాయాలి వుంటుంది. పుస్తకప్రతులు క్రౌన్ ఆక్టోవో సైజులో 300 అచ్చుపుటలకు మించరాదు.

పై రెండు పుస్తకాల పోటీలో పాల్గొనువారు 1962 డిసెంబర్ 31 వరకు అకాడమీకి ఎంట్రీలను అంపాలి. అనువాద గ్రంథాలు పోటీకి పనికిరావు, స్వంతరచనలై వుండాలి. గ్రంథప్రతులను వ్యవహారిక లేక గ్రాంథిక భాషలో వ్రాయవచ్చు.

ఉత్తమ రచనగా యెన్నికైన గ్రంథకర్తకు ప్రణాళిక ప్రకారము బహుమతుల ప్రకటన జరిగిన వెంటనే రు. 500 యివ్వబడును. మిగతా మొత్తము 5 అచ్చుప్రతులను అకాడమీకి అందజేసినతర్వాత చెల్లించబడుతుంది. 5 ప్రతుల్లో 3 ప్రతులు ప్రభుత్వానికి అంపాల్సివుంటుంది. ఈ 5 ప్రతులను బహుమాన ప్రకటనానంతరం 6 మాసాల్లోగా రచయిత సమర్పించాల్సి వుంటుంది.

బహుమతులకు సంబంధించిన అన్ని విషయాల్లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యనిర్వాహకవర్గ నిర్ణయమే అంత్యనిర్ణయంగా నుండగలదు.

ఒరిస్సాలో నెహ్రూ ఎన్నికల ప్రచారం

భువనేశ్వర్, జనవరి 1

ఒరిస్సానుండి పార్లమెంటు స్థానాలకు జరిగే ఎన్నికలకయి కాంగ్రెసు ప్రచారాన్ని ప్రధానినెహ్రూ ప్రారంభిస్తారు. శ్రీ నెహ్రూ రఘునాథపూర్, తిర్‌తోల్, కుసాంగ్ లలో ప్రసంగిస్తారు రేపు. రేపు ఉదయము ప్రధానినెహ్రూ భువనేశ్వర్‌కు వస్తున్నారు. కటక్‌లో జనవరి 3వ తేదిన ప్రసంగిస్తారు. పాట్నాకునాల్గవతేదిన వెళ్ళుతారు.

—...

డాన్ పత్రిక భారత వ్యతిరేక ప్రచారం

కరాచి, జన 1

భారతదేశం తనకు అనుకూలంగా అహింసా నినాదాన్ని వాడుతున్నదే కాని దానికి ఎప్పుడూ అహింసలో విశ్వాసంలేదని పాకిస్తాన్ తన విదేశ విధానాన్ని సమీక్షించుకొని తన స్నేహబంధాల మదింపు చేసుకోవాలని డాన్ పత్రిక నేడు సంపాదకీయంలో తిరిగి భారత వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించింది. గోవాపై భారత ప్రభుత్వం తీసుకున్న చర్య అంతర్జాతీయ శాంతికి ప్రమాదకరమని ఈ పత్రిక వ్యాఖ్యానించింది.

—...

ఇండియా- తూర్పు జర్మనీల మధ్య వాణిజ్యం

న్యూఢిల్లీ, జనవరి 1

ఇండియా-తూర్పు జర్మనీల మధ్య గతసంవత్సరం రు. 16 కోట్ల మేరకు వ్యాపారం జరుగగా ఇప్పుడు 1962లో ఈ వ్యాపారం రు. 24 కోట్లకు పెరిగే అవకాశం కలదు. ఈ రెండు దేశాల మధ్య 1962 సంవత్సరానికై వాణిజ్య సంప్రదింపులు జరిగాయి.

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

పవిత్రమైన తులసీదాస్ రామాయణము నుండి ఒక ఘట్టం.

చిత్రభారతివారి:

రామ్‌లీల

(ఈస్ట్‌మ్యాన్ కలర్)

తా: అభిభట్లాచార్య, లీలాచిట్నీస్, బిపిన్‌గుప్త, జయశ్రీ.

దర్శకత్వం:- చంద్రకాంత్. సంగీతం:- యస్. యన్. త్రిపాఠి.

త దుపరి మార్పు:

అశోక్- హైదరాబాద్. మనోహర్- సికింద్రాబాద్.

5 వ సంయుక్త వారము

సుబోధ్ ముఖర్జీస్

జంగ్ (ఈస్టుమ్యాన్‌కలర్)

తా॥ అంబాల రాణి సైరాబాను, మీనాకపూర్, శశికళ, అనూప్‌కుమార్, అజాగ్, లలితాపవార్, హెలెన్.

నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ సంగీతం: శంకర్ - జైకిషన్.

దిల్‌షాద్ హైదరాబాద్. — అజంతా సికింద్రాబాద్.

ప్రతి రోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు ప్రకాష్- గుల్బర్గా.

కాంప్లిమెంటరీలు తెల్లనేరవు.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

Editer Printed and Published by N Narothum Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing press Hyderabad- A. p.